తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

11 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 175

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం

న్యూఢిల్లీ,తరంగాలు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా -మిగతా 3 లో

## మరోసారి హస్తినకు

# సీఎం రేవంత్

పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

- కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల జర్నీ
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళు_న్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. -మిగతా 3 లో



## 46 జీవోపై ప్రభుత్వ

# వైఖరి ఏంటి?

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా

హైదరాబాద్,తరంగాలు

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు -మిగతా 3 లో



## కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

- కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడింది
- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- వ్యాక్సిన్ వల్ల తమ పిల్లలు మృతి చెందారంటూ పిటిషన్

న్యూఢిల్లీ,తరంగాలు

కరోనా సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలిపింది. కరోనా వ్యాక్సిన్ కారణంగా తమ పిల్లలు మృతి చెందారంటూ -మిగతా 3 లో



## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,తరంగాలు

ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం -మిగతా 3 లో

## ఇది ప్రజాపాలన కాదు..

# ప్రజాపీడిత పాలన



- కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు
- చరిత్ర చెరిపేస్తామన్న భ్రమలో ప్రభుత్వం...
- ఆశ వర్కర్లను అవమానించారు...
- ఆదాని విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి
- రాహుల్ టీషర్ట్ వేస్తే సరే.. మేము అదే టీషర్ట్ వేస్తే అరెస్టులా..
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు

కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల -మిగతా 3 లో



## ఈనెల 17న తెలంగాణలో

# రాష్ట్రపతి పర్యటన

- ఈ నెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో రాష్ట్రపతి
- 24 గంటలు పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశం

హైదరాబాద్,తరంగాలు

ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి -మిగతా 3 లో




# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

- వాయిదాకు హైకోర్టు నిరాకరణ


హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. -మిగతా 3 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!

సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు





న్యూఢిల్లీ,తరంగాలు

యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

# ఆర్బీఐ గవర్నర్‌గా చివరిరోజు శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

-సంజయ్ మల్హోత్రకు అభినందనలు
-మల్హోత్రకు అపారమైన అనుభవం ఉంది
- సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్
-ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడి

హైదరాబాద్, తరంగాలు



సైబర్ సెక్యూరిటీ అంశం సవాల్‌గా మారుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా తన చివరిరోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంజయ్ మల్హోత్రకు అభినందనలు తెలిపారు. ఆయనకు అపారమైన అనుభవం ఉందని, సీబీడీసీ, యూఎల్ఎక్స్ వంటి ఆర్బీఐ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. సైబర్ హెచ్చరికలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యతలను పునరుద్ధరించడం అత్యంత ముఖ్యమైన విషయమన్నారు. గత నాలుగేళ్లుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో గత అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠస్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర బ్యాంకు బృందానికి ఆయన ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పదవీ విరమణ చేయనున్నానని... ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిన మోదీకి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. ఆర్థికమంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేళ్లుగా సమన్వయం బాగుందని పేర్కొన్నారు.

# బాబు క్యాబినెట్‌లోకి నాగబాబు!?

-మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయం!
-త్వరలోనే అధికారికంగా రానున్న ప్రకటన


అమరావతి,తరంగాలు



జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నటుడు నాగబాబును రాజ్యసభకు పంపుతారనే ప్రచారం ఇటీవల జోరుగా సాగింది. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు స్థానాల్లో ఒకటి నాగబాబుకు ఇస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ, మూడు సీట్లకు వేరే అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కనున్నట్లు తెలిసింది. నాగబాబును మంత్రివర్గంలోకి చంద్రబాబు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం 25 మందిని క్యాబినెట్‌లోకి తీసుకొవచ్చు. ప్రస్తుతం 24 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో జనసేన నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బీజేపీ నుంచి ఒకరికి మంత్రిగా అవకాశం దక్కింది. ఇప్పుడు ఏపీ క్యాబినెట్‌లోకి నాగబాబును కూడా తీసుకోనున్నట్లు సమాచారం. మిగిలిన ఆ ఒక్క మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే అధికార ప్రకటన రానున్నట్లు సమాచార

# ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

-అమెరికా-చైనా మధ్య పన్నులు ఉండవు
-టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరు
-తమ ప్రయోజనాలను రక్షించుకుంటామన్న జిన్‌పింగ్





న్యూఢిల్లీ,తరంగాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా-చైనా వాణిజ్యం గురించి ప్రస్తావించిన ట్రంప్.. చైనా వస్తువులపై భారీగా పన్నులు వేస్తానంటూ పేర్కొన్నారు. అయితే తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన జిన్‌పింగ్ అమెరికా-చైనా మధ్య పన్నులు, టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. అదే సమయంలో తమ చైనా ప్రయోజనాలను రక్షించుకుంటామని జిన్‌పింగ్ తేల్చి చెప్పారు.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడి కుర్చీలో కూర్చోనున్న రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. దౌత్యపరంగా, వాణిజ్యం సహా ఇతర రంగాల్లో అమెరికాతో వివిధ దేశాలకు ఉన్న సంబంధాలపై తన విజన్‌ను బయటపెడుతున్నారు. అయితే తాను అధికారంలోకి వస్తే.. కొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీగా ట్యాక్స్‌లు విధిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భారత్, చైనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విషయంపై తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ట్యాక్స్, టెక్ యుద్ధాల్లో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టం చేశారు.పన్నుల యుద్ధం, వాణిజ్య యుద్ధం, టెక్నాలజీ వార్ అనేవి ఆర్థిక చట్టాలకు విరుద్ధంగా నడుస్తాయని.. ఇందులో ఎవరూ విజేతలు ఉండరని తాజాగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి 10 అంతర్జాతీయ సంస్థల అధినేతలతో భేటీ అయిన జిన్‌పింగ్.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సొంత వ్యవహారాలతోపాటు అభివృద్ధి, భద్రత, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకునేందుకు చైనా కట్టుబడి ఉన్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న ఆర్థిక మందగమనంపై స్పందించిన జిన్‌పింగ్.. ఈ సంవత్సరం 5 శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తామనే లక్ష్యం అందుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో చైనా కీలక పాత్ర పోషించడం కొనసాగుతుందని ఈ సందర్భంగా జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న జిన్‌పింగ్.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే కొన్ని రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే జిన్‌పింగ్‌తో మాట్లాడానని.. ఆయన బాగా కలిసిపోయినట్లు ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# తెలంగాణ నేతన్నలకు శుభవార్త

-త్వరలోనే చేనేత రుణమాఫీ
-మంత్రి తుమ్మల కీలక ప్రకటన



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మ్నొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. 'చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు్న రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జరి

హైదరాబాద్, తరంగాలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలుమార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# మరోసారి హస్తినకు సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో



పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటి తరువాయి)

నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని%ొ%ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి



పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చున్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

# ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

(మొదటి తరువాయి)

వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుబీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

# కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

**-కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు**

**-బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు**

హైదరాబాద్,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.




కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

(మొదటి తరువాయి)

డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం




ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

# ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

(మొదటి తరువాయి)

ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

# 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

(మొదటి తరువాయి)

దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

(మొదటి తరువాయి)

ఇద్దరు మహిళల తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీవీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపించారు. కొవిడ్-19 మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కారణంగా ప్రజల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. వ్యాక్సినేషన్, దాని దుష్ప్రభావాల అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే సమగ్రంగా పరిశీలించిందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి వివాదం లేదని, కానీ ఆ వ్యాక్సినేషన్ తర్వాతే వారు చనిపోయారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వీరి మృతిపై నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం, పోస్టుమార్టం నివేదికను ఇవ్వడం, నిర్దేశించిన కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇరువురి వాదనలు విన్నసుప్రీంకోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది.

# ఈనెల 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, సమన్వయంతో నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.


సంపాదకీయం

# చమురు విపణిపై పోరులో సిరియా బలి

ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి నేటి ఉక్రెయిన్ వివాదం వరకు రష్యాకు విశ్వసనీయ మిత్రుల జాబితాలో అగ్ర స్థానంలో ఉన్న దేశం సిరియా. వామపక్ష భావజాలం కంటే సిరియా భౌగోళిక స్థానమే వాణిజ్య అవసరాలరీత్యా ఆ అరబ్ దేశానికి రష్యాను అత్యంత సన్నిహితం చేసింది. ప్రపంచవ్యాప్తంగా రష్యా ప్రభావం అంతరించిపోయిందని భావించిన క్రమంలో దశాబ్దం క్రితం సిరియాలో అమెరికా అనుకూల తిరుగుబాటుదారుల కారణాన బషార్ అల్ అస్సాద్ సర్కారు పతనపు అంచుకు చేరింది. రష్యా ఆ కీలక సమయంలో బషార్ ప్రభుత్వానికి సైనికంగా చేయూతనిచ్చి నిలబెట్టింది. తద్వారా తాము ఇంకా అమెరికాకు అడ్డుకట్ట వేయగలుగుతామని ప్రపంచానికి రష్యా సంకేతాలు పంపించింది టర్కీ, ఐరోపా ఖండం తమ చమురు, గ్యాస్ అవసరాల కొరకు రష్యాపై ఆధారపడుతున్నాయి. వాటి ఈ అనివార్యతను రష్యా తన వజ్రాయుధంగా వాడుకొంటోంది. అమెరికా, ఐరోపా దేశాలు రష్యా అధిపత్యాన్ని నిర్మూలించి దాని ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో బెలరూస్, ఉక్రెయిన్ ఉద్రిక్తతలు తెరపైకి వచ్చాయి. రష్యా తరహా భారీ నిక్షేపాలు ఉన్న ఇరాన్, ఖతర్ దేశాలు కూడ గ్యాస్ విపణిపై పట్టుకొరకు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా ఆంక్షల కారణాన ఇరాన్ వెనుకంజలో ఉండగా ఖతర్ మాత్రం ముందుకు దూసుకెళ్లుతోంది. ఖతర్ నుండి పైపు లైను ద్వార ఐరోపాకు చమురు, గ్యాస్ సరఫరాలకు సిరియా సహకారం అనివార్యం. అమెరికా, ఐరోపా, టర్కీలు ఖతర్‌కు ఈ విషయమై బాసటగా నిలుస్తున్నా సిరియా అందుకు అంగీకరించడం లేదు. తమకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న రష్యా, ఇరాన్‌లను కాదని ఖతర్ ప్రతిపాదనకు సిరియా ఆంగీకరించలేదు, అధ్యక్షుడు బషార్ అల్ అస్సాద్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటుకు ఇది ఒక ప్రధాన కారణమని విశ్లేషకుల అభిప్రాయం. సిరియాలోని మధ్యధరా సముద్రతీర ప్రాంతాలలో నౌకా, వైమానిక దళాల స్థావరాలను నెలకొల్పుకోవడం ద్వారా ఐరోపాకు అవసరమైన చమురు సరఫరా జరుగుతుండే సముద్ర మార్గాలపై తన పట్టును పటిష్ఠపరచుకోవడానికి రష్యా ప్రయత్నిస్తోంది. అలాగే కీలక జలాల్లో నాటో, అమెరికాలను నిలువరించడం, తమపై తిరగబడ్డ ఉక్రెయిన్, బెలరూస్ దేశాల భూభాగాల ద్వారా కాకుండా ప్రత్యామ్నాయంగా తన గ్యాస్, చమురు సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి రష్యా సంకల్పించింది. ఇందుకు మిత్ర దేశమైన సిరియా సముద్ర తీరం రష్యాకు కలిసి వచ్చింది. చమురు ఉత్పాదక దేశమైన రష్యా మధ్యధరా తీరంలోని లిబియాతో సహా అవతలి వైపు ఉన్న చమరు ఉత్పాదక అరబ్బు దేశాలలో కూడ తన పలుకుబడిని పెంచుకున్నది. సిరియాలో బషార్ అల్ అస్సాద్ ప్రభుత్వాన్ని పరిరక్షించడం ద్వారా రష్యా తన సైనిక, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకున్నది. కీలక ప్రపంచ వ్యవహారాలలో తన పాత్ర, అభీష్టం కూడా ఉంటుందని దౌత్యపరంగా సూచనలు పంపింది బషార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దశాబ్దానికి పైగా పోరాడుతున్న తిరుగుబాటుదారులకు అమెరికా, టర్కీ, కొన్ని గల్ఫ్ దేశాలు బాసటగా ఉన్నాయి. అయినా తిరుగుబాటుదారులను రష్యా వైమానిక దళాల సహాయంతో నిర్దాక్షిణ్యంగా అణిచివేయడం ద్వారా తన అధికారాన్ని బషార్ కాపాడుకోగలిగారు. ఇరాన్, దాని అనుకూల సాయుధ షియా బృందాలు కూడా బషార్‌కు పూర్తిగా మద్దతుగా నిలిచాయి. బయటి నుండి ఎంత మద్దతు పొందినా స్థానికంగా తిరుగుబాటుదారులతో సంధికి కాదు కదా కనీసం చర్చలు జరిపేందుకు సైతం సిరియా ప్రభుత్వం ముందుకు రాలేదు. తిరుగుబాటును బషార్ ప్రభుత్వం పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చిందని అత్యధికులు భావించారు, బషార్‌ను గద్దె దించడం వీలుకాదని చాలా మంది విశ్వసించారు. అయితే అనూహ్యంగా గత పక్షం రోజులలో ఎలాంటి ప్రతిఘటన లేకుండా సిరియా సైనిక దళాలు స్వచ్ఛందంగా తిరుగుబాటుదారులకు లొంగిపోవడంతో బషార్ ప్రభుత్వం పతనమయింది. ఇది చాలా ఆశ్చర్యకరమైన పరిణామం. సరే, బషార్ దేశం నుంచి పరారయ్యారు. ఇప్పుడు సిరియాను ఎవరు ఏ విధంగా పాలించనున్నారు? ఇదే అందరినీ వేధిస్తున్న ప్రశ్న. సద్దాం హుస్సేన్ తర్వాత ఒకప్పటి అరబ్బు అగ్రరాజ్యం, విభిన్న సంస్కృతుల సమ్మేళనమైన ఇరాఖ్ విచ్ఛిన్నమై ఉగ్రవాదానికి ఊతమైంది. పొరుగున ఉన్న ఇరాఖ్‌లో వలే సిరియాలో కూడ క్రైస్తవులు, షియా, సున్నీ తెగల ముస్లింలు కలిసి మెలిసి నివసిస్తున్నారు. ఈ రెండు దేశాలలోనూ సిరియా క్రైస్తవుడయిన మైఖెల్ అఫ్లాఖ్ స్థాపించిన (వామపక్ష భావజాల ప్రభావిత) బాత్ పార్టీ సైనిక కమాండర్లు సద్దాం హుస్సేన్, బషార్ అల్ అస్సాద్ తండ్రి హాఫెజ్ అల్ అస్సాద్‌లు ఇరాఖ్, సిరియా దేశాధినేతలుగా సుదీర్ఘకాలం పాలించారు. వర్గ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలలకు బాత్ పార్టీ భావజాలం ప్రాధాన్యమిస్తుంది అరబ్బులలో అభ్యుదయ భావాలు కలిగి లౌకిక వాదం వర్ధిల్లిన ఏకైక దేశం సిరియా కూడా ఎట్టకేలకు ఇస్లామిక్ మతఛాందసవాదుల చేతికి చిక్కిందని చెప్పవచ్చు. అల్‌ఖైదా ఒడిలో పెరిగిన ఉగ్రవాది అబూ మోహమ్మద్ అల్ జ్వాలనీ ఆచూకీ తెలిపితే పది మిలియన్ డాలర్ల పారితోషికాన్ని ఇస్తామని అమెరికా ఒకప్పుడు ప్రకటించింది. మరి అదే జ్వాలనీ నేడు సిరియాను పూర్తిగా తన గుప్పిట్లో పెట్టుకుంటే పరాయి దేశం వ్యవహారంతో తమకు సంబంధం లేదని అమెరికా ప్రక్కకు తప్పుకున్నది! ఇది, ప్రపంచ అగ్రరాజ్య ద్వంద్వ నీతిని ప్రతిబింబిస్తుందనడంలో సందేహం లేదు. గఅత్యధికులు అభిప్రాయపడుతున్నట్లుగా సిరియాలో ప్రస్తుత పరిణామాలు షియా%-% సున్నీ తెగల మధ్య అధికార పోరాట పర్యవసానాలు ఎంత మాత్రం కాదు. అవి, మూమ్మాటికీ గ్యాస్ విపణిపై పట్టు కోసం జరుగుతున్న పోరాటం విపరిణామాలే. చమురు, సహజ వాయువు నిల్వలు అపారంగా ఉన్న అరబ్బు నేల నుండి ఐరోపాకు వెళ్లే మార్గంలో భౌగోళికంగా అనువైన ప్రదేశంలో మధ్యధరా సముద్రం తీరంలో సిరియా ఉండడంతో అక్కడ అస్మదీయ పాలకులు అవసరం.

# ప్రహసనంగా మారుతున్న పార్లమెంట్

ఒక గుర్రానికీ, దుప్పికీ మధ్య ఘర్షణ జరుగుతుంది. దుప్పితో నెగ్గకురాలేని గుర్రం వేటగాడి వద్దకు వెళ్లి సహాయం కోరుతుంది అందుకు సరేనన్న వేటగాడు నీ దవడల మధ్య ఇనుప కడ్డీ పెట్టి కళ్లెం బిగించేందుకు, నీ వీపుపై జీను వేసి నేనెక్కి నడిపించేందుకు అనుమతించు చాలు. నీ శత్రువును వెంటాడి వేటాడొచ్చు.. అని అంటాడు. ఈ షరతులకు గుర్రం అనుమతిస్తుంది. చివరకు దుప్పినైతే వేటగాడు వేటాడి చంపుతాడు కాని గుర్రాన్ని అలాగే అదుపులో ఉంచుకుంటాడు. దుప్పిమీద కోపంతో వేటగాడి సహాయం కోరితే జీవితాంతం వేటగాడి అదుపులో ఉండాల్సి వస్తోందని గుర్రం బాధపడుతుంది. కొన్ని వందల సంవత్సరాల క్రితం గ్రీసులో ఒక బానిస చెప్పిన పిట్టకథల్లో ఇదొకటి. ప్రజాస్వామ్యాలు ఎలా మరణిస్తాయి' (హౌ డెమాక్రసీస్ డై) అన్న పుస్తకంలో హార్వార్డ్ యూనివర్సిటీకి చెందిన రాజనీతి శాస్త్రజ్ఞులు స్టీవెన్ లెవిట్స్కీ, డేనియల్ జిబాల్ట్ ఈ పిట్టకథను ఉటంకిస్తూ ఎన్నికైన నేతలు తమ అధికారాన్ని పెంచుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని ఎలా హరిస్తారో వివరించారు. అమెరికా ప్రజాస్వామ్యంపై డోనాల్డ్ ట్రంప్ ప్రభావాన్ని కూడా ఈ పుస్తకం వివరిస్తుంది. పరస్పర సహనం, గౌరవం అధికార ప్రతిపక్షాలు ఎలా కోల్పోతాయో ఈ రచయితలు వివరించారు. వెనిజులా, రష్యా వంటి లాటిన్ అమెరికా, యూరప్ దేశాల్లో పరిస్థితులను కూడా వారు తమ వాదనలను సమర్థించుకునేందుకు ఉదహరించారు. భారతదేశంలో కూడా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అనిపించదు. గత పది రోజులుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలను చూస్తుంటే అసలు ప్రజాస్వామ్య ప్రక్రియను కొనసాగించేందుకు ఎవరికైనా ఆసక్తి ఉన్నదా అనిపిస్తుంది. 18వ లోక్‌సభ ప్రారంభమైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ తన ప్రభుత్వం సభలోనూ, బయటా ఏకాభిప్రాయం సాధించేందుకు కృషి చేస్తుందని, కాని ప్రతిపక్షం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ప్రజలు ఆశిస్తారని, సభలో హంగామా సృష్టించడం వారికి నచ్చదని చెప్పారు. నవంబర్ 25న శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా మోదీ దాదాపు ఇదే వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తిరస్కరించిన గుప్పెడు మంది తమ స్వార్థపర రాజకీయ ప్రయోజనాలకోసం పార్లమెంట్‌ను భగ్నం చేయాలని చూస్తున్నారని కొత్త ఆలోచనలతో,




ఉత్సాహంతో వచ్చిన కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ వ్యాఖ్యలు ఎలా ఉన్నప్పటికీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, శీతాకాల సమావేశాలు రెండూ పెద్దగా జరగలేదు. బీజేపీని 240 సీట్లకు కుదించామన్న ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు తొలి సమావేశాల్లో కలిసికట్టుగా సభలో తమదే పై చేయి అన్నట్లుగా వ్యవహరించాయి. కాని బడ్జెట్ సమావేశాలకూ శీతాకాల సమావేశాలకూ మధ్య జరిగిన హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాలు సాధించడంతో ప్రతిపక్షాల నైతిక స్థైర్యం దెబ్బతిన్నది. కాని సరిగ్గా శీతాకాల సమావేశాలకు ఒకటి రెండు రోజుల ముందు అదానీ రాష్ట్ర ప్రభుత్వాలకు ముడుపులు చెల్లించారని అమెరికన్ ప్రాసిక్యూటర్లు ఆరోపించడం ప్రతిపక్షాలకు, ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఉత్సాహాన్ని రేకెత్తించింది. దీనితో అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని వారు డిమాండ్ చేస్తూ ఉభయ సభలను స్తంభింపచేయడం మొదలు పెట్టారు. రాజ్యాంగ దినోత్సవం, ఒకటి రెండు బిల్లులపై చర్చలు జరిగినప్పటికీ గత 15 రోజులుగా పార్లమెంట్‌లో పెద్దగా కార్యకలాపాలు జరగలేదు. అసలు పార్లమెంట్‌లో జరుగుతున్నది ప్రజలు గమనిస్తున్నారా? ఎంతమందికి పార్లమెంటరీ కార్యకలాపాల పట్ల ఆసక్తి ఉన్నది? జాతీయ స్థాయిలో ఢిల్లీలో కాలుష్యం, మహారాష్ట్రలో దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణస్వీకారం, ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన, సిరియాలో తిరుగుబాటు వంటి వార్తలకు వచ్చిన ప్రాధాన్యం కూడా పార్లమెంట్ సమావేశాలకు రావడం లేదు. పార్లమెంట్‌లో ఎంపీలు లిఖిత పూర్వకంగా అడిగే ప్రశ్నల్లో, మంత్రులు ఇచ్చే జవాబుల్లో పస కనబడడం లేదు. అంతా యాంత్రికంగా, మొక్కుబడిగా జరుగుతున్నట్లు కనపడుతోంది. నిజానికి గత కొద్ది సంవత్సరాలుగా పార్లమెంట్‌లో అద్భుతమైన ప్రసంగాలు కానీ, చర్చలు కానీ జరిగిన దాఖలాలు లేనే లేవు. ఒకప్పుడు హేమాహేమీలైన నేతలు మాట్లాడుతుంటే మీడియా, అతిథుల గ్యాలరీలు కిక్కిరిసిపోయి కనిపించేవి. ఇప్పుడు పార్లమెంట్ గ్యాలరీలు మీడియా ప్రతినిధులు లేక వెలవెలబోతున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, అధిక దూరం నడవాల్సి రావడం, పార్లమెంట్‌లో చర్చలు జరగకపోవడం వల్ల మీడియా ప్రతినిధులు ఎప్పుడో కాని వెళ్లవలసిన అవసరం కూడా కనపడడం లేదు. మొదటి లోక్‌సభ సగటున ఏడాదికి 135 రోజులు సమావేశమయితే రాను రానూ ప్రతి లోక్‌సభ సమావేశాలు తగ్గిపోతూ వస్తున్నాయి. 17వ లోక్‌సభ కేవలం 55 రోజుల పాటే సమావేశమైంది. పార్లమెంట్‌లో ఆమోదించే అనేక బిల్లులు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కాని వాటి గురించి కూడా పార్లమెంట్‌లోనూ, బయటా జరగాల్సిన చర్చ జరగడం లేదు. చర్చ లేకుండా వాటిని ఆమోదించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. 17వ లోక్‌సభలో 35 శాతం బిల్లులపై కేవలం గంటలోపే చర్చ జరిగి ఆమోదం పొందాయి. 18వ లోక్‌సభ ముగిసే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. అసలు 'మోదీ అదానీ ఏక్ హై' అని పార్లమెంట్‌లో నినాదాలు చేస్తూ, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రతిపక్షాలకు మీడియాలోనూ, బయటా ఎంత ప్రాధాన్యత లభిస్తోంది? అదే సమయంలో కశ్మీర్ స్వతంత్రతను సమర్థించిన అమెరికన్ పారిశ్రామికవేత్త జార్జి సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలున్నాయని బీజేపీ నేతలు చేస్తున్న వాదనలను ఎంత మంది పట్టించుకుంటున్నారు?

# మారిన సర్కారు - మారని ధరణి

గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు గడిచింది. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాక పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర భౌగోళిక వైశాల్యం రెండు లక్షల పన్నెండు వేల ఏడు చదరపు కిలోమీటర్లు. భూమి మొత్తం విస్తీర్ణం రెండు కోట్ల ఎనభై లక్షల ఎకరాలు. రాష్ట్రంలో భూమి రికార్డుల కంప్యూటరీకరణలో భాగంగా 2018లో భూప్రక్షాళన పేరుతో తేలిన భూమి విస్తీర్ణం రెండు కోట్ల 55 లక్షల ఎకరాలు. ఏ వివాదాలు లేని భూములు రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షలు. వివాదాలు ఉన్న భూములు 17 లక్షల 89వేల ఎకరాలు. ఏ వివాదాలు లేని పట్టా భూములు 1,42,12,826 ఎకరాలు. నగరాలు, గ్రామీణ నివాస ప్రాంతాలు మొత్తం కలిపితే 24 లక్షల ఎకరాలు. వక్ఫ్, దేవాలయ భూములు రెండు కలిపితే ఒక లక్షా పందొమ్మిది వేల ఏడు వందల ఎకరాలు. లావుని పట్టాలుగా ఇవ్వబడినవి 20 లక్షల పైచిలుకు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి ఏడు లక్షల ఇరవై వేల ఎకరాలు. గెట్టు పంచాయితీ లేని అటవీ భూములు 41,74,652 ఎకరాలు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా నమోదు చేయబడినవి 11 లక్షల 95 వేల 889 ఎకరాలు. అందులో పట్టాదారులందరికీ కొత్త పాసు పుస్తకాలను పంపిణీ చేసింది. వీటితో పాటుగా ప్రభుత్వ భూములను, వ్యవసాయేతర భూములను, వక్ఫ్, దేవాలయ భూములు, అటవీ భూములు, లావణి పట్టాల భూములను చేర్చింది. వాటి విస్తీర్ణాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేసింది. కొంచెం మొత్తం భూమి లెక్కలు బయటికి వచ్చాయి. పట్టా భూముల రిజిస్ట్రేషన్ అధికారాలను సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి తహశీల్దారుకు జాయింట్ రిజిస్టార్ హెూదాగా నామకరణం చేసి అక్కడే పట్టా భూముల రిజిస్ట్రేషన్‌కు అధికారాలను ఇచ్చింది. ల్యాండ్ రికార్డ్స్ అప్డేషన్ ప్రోగ్రాంలో చోటుచేసుకున్న తప్పులు ఒక్కొక్కటి బయటికి వచ్చాయి. అందులో పట్టేదారు పేరు, తండ్రి పేరు, కులం, జెండర్, విస్తీర్ణం, భూమి స్వభావం, కాస్తు కాలం లాంటి ఎన్నో తప్పులు బయటికి వచ్చాయి. పొరపాట్లు సవరించే అధికారం స్థానిక రెవెన్యూ అధికారికి కాకుండా ప్రతి చిన్న తప్పు సరిదిద్దడానికి పై అధికారులకు అధికారాలను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. 80 శాతం పనులు




తహశీల్దారు వద్దనే జరగవలసింది కానీ, అన్ని అధికారాలు కలెక్టర్‌కి ఇచ్చేశారు. ఇక్కడే రైతుల అవస్థలు మొదలయ్యాయి. ఒక్కొక్కరిది ఒక్కో సమస్య... తహశీల్దారు నా పరిధి లేదంటున్నారు. అన్నీ కలెక్టర్ అనేసరికి అందరూ కలెక్టర్, ఆర్డీఓ, మండల ఆఫీస్ చుట్టూ తిరగలేకపోతున్నారు. 60 నుంచి 70శాతం రైతులు అనేక కష్టాలు పడుతూనే ఉన్నారు. ఎంతోమంది ఎన్నో రకాల సమస్యలతో రెవెన్యూ కార్యాలయాల ముందు దరఖాస్తు చేసినప్పటికీ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదు. అన్నింటికీ జవాబులు కలెక్టర్ లేదా హైదరాబాదు నాంపల్లి భూమి కమిషనర్ వద్దనే కేంద్రీకృతమయ్యాయి. గత ప్రభుత్వంలోనే గ్రామాల వారీ సర్వే చేసినప్పుడు ప్రతి గ్రామంలో 200 నుంచి 300 వరకు సమస్యలు పెండింగ్‌లో ఉన్నట్టు లెక్క తేలింది. వాటిని ధరణి పోర్టల్‌లో ప్రవేశపెట్టిన ఏ మాడ్యులర్ కూడా పరిష్కరించలేదు. దీనికి కారణం ధరణి మాడ్యూల్ సాఫ్ట్‌వేర్ టెక్ ఇతర దేశస్తుల చేతుల్లో ఉంది. రోజురోజుకు సమస్య తీవ్రమయ్యింది. ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వంలో మార్పు రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయింది. దీనికి ధరణిలోని లోపాలు ఒక కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామంటూ ప్రచారం చేసింది. ఆ స్థానంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం తెస్తానని ఎన్నికలలో వాగ్దానం చేసింది. ప్రజలు ప్రజా సంఘాలు, రైతులు, రైతు సంఘాలు, మేధావులు, పత్రికలు, అందరూ కలిసికట్టుగా ధరణి పోర్టల్‌ను వ్యతిరేకించారు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రోజు వరకు ధరణిలో ఉన్న పోర్టల్ పని బాధ్యతలను ఎన్ఐసికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్టుగా చెబుతున్నారు. పట్టేదారు తండ్రి పేరు, జెండర్ కరెక్షన్, కులం, జీపీఏ రిజిస్ట్రేషన్లకు అనుమతించినట్టుగా సమాచారం ఉంది. నిజానికి జరగవలసిన పనులు పట్టేదారు పేరులో ఉన్న తప్పులు, విస్తీర్ణంలో దొర్లిన తప్పులు, భూమి రకం, కాస్తు కాలంలో కౌలుదారు పేరు, పట్టేదారులను నిషేధిత జాబితా నుంచి తొలగించే పనులు పార్టు బి, డిజిటల్ సంతకాల పెండింగ్ లాంటివి ఇప్పటివరకు జరగలేదు. ఐదు లక్షల ధర వరకు భూమి విలువ చేసే పనులను ఆర్డీఓకి దఖలుపరిచారు. ఇవి తప్ప మిగతావన్నీ కలెక్టర్ లేదా సీసీఎల్ఏ వద్దనే ఉండనిచ్చారు. అంతేకాకుండా ధరణి స్థానంలో 'భూమాత' పేరుతో కొత్త ఆర్ఓఆర్ చట్టం తెస్తాం అంటున్నారు. పూర్తి స్థాయి ధరణి 2020 చట్టం, 2024... రెండు చట్టాల ముసాయిదాలు నల్సార్ యూనివర్సిటీకి ఇచ్చారు. క్షేత్రస్థాయి అనుభవం ఉన్నవారిని పరిగణనలోకి తీసుకున్నట్టుగా అనిపించడం లేదు. ముసాయిదా పాత చట్టాలను పోలి ఉన్నది. అందుకు 1971లో రూపొందించబడిన చట్టాన్ని పరిగణనలోకి తీసుకుంటే సరిపోయేది. 2024 కొత్త ఆర్ఓఆర్ ముసాయిదాపై అన్ని జిల్లాల కలెక్టర్లు సమావేశాలు నిర్వహించారు. కొన్ని ప్రజా సంఘాలు, రెవెన్యూ సంఘాలు, రిట్మైర్డు రెవెన్యూ ఉద్యోగులు, అందరూ సూచనలు, సలహాలు ఇచ్చారు. వీటిని పరిగణనలోకి తీసుకుంటే బాగుండేది. కానీ అవేవీ పరిగణనలోకి తీసుకోలేదు. సమస్య మరింత జఠిలం కాకుండా ఉంటే ప్రజలు స్వాగతిస్తారు. పది సంవత్సరాలుగా పడుతున్న కష్టాలు కొత్త సర్కారు నివృత్తి చేస్తుందని అనుకున్నారు.

# దళితులలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

**-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 (తరంగాలు)**
మాలలందరూ ఒక తాటిపై నిలబడాలని వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు.మాల మహానాడు మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షురాలు గౌరీ శ్రీ ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాల, జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు స్టేట్ సెక్రటరీ జనరల్ బొల్ల మల్ల నర్సింగ్ రావు,జనరల్ సెక్రటరీ శ్యామ్, మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రాజ్ కుమార్ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ... సికింద్రాబాద్ లో నిర్వహించిన మాల మహానాడు సభకు లక్షలాదిగా తరలివచ్చిన మాల సోదరులకు సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.బాబా సాహెబ్ అంబేద్కర్ చూపించిన బాటలో నడుస్తూ దళితులందరూ ఐక్యంగా నిలబడి హక్కులను సాధించుకోవాలని సూచించారు.మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షురాలు గౌరీ శ్రీ మాట్లాడుతూ కొంత మంది తమ స్వార్ధ రాజకీయాల కోసం ఐక్యంగా ఉన్న దళితులను విడిదిసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ పేరుతో దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని వాపోయారు.ఈ సమావేశంలో అధ్యక్షులు పి భరత్, ప్రధాన కార్యదర్శి పి ఆకాశ్, వైస్ ప్రెసిడెంట్ టివి ప్రభాకర్ రావు, సెక్రెటరీ జి రజిని, కోశాధికారి ఎస్ ఎస్ నర్మదా భాయి , ఆర్గనైజర్ శాంతి నాథ్, అడ్వైజర్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయవద్దు

**-ఎంపీవో వెంకటేశ్వరరావు**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
పంచాయతీ లలో సెక్రటరీలు పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం చేయరాదని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం పినపాక, జానంపేట, దుగినే పల్లి లో ఆయన పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ లలో పారిశుధ్యం తొ పాటు శానిటేషన్, విద్యుత్ దీపాల నిర్వహణ, మంచినీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచడం వంటి పనులు కచ్చితంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూడటమే కాకుండా ఫ్రైడే డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కాలువలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని సూచించారు. ఇంటి పన్నుల వసూలు, రికార్డులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సక్రమంగా నిర్వహించిన సెక్రటరీలను అభినందించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఉమామహేశ్వరరావు, రహీం, సంధ్య, జైపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో మంచి వరవడి, క్రమశిక్షణ పెంపొందించుకోవాలి...

**సందేశమిచ్చిన ఎం.పీ.డీ.వో జె క్రాంతి**



**కేసముద్రం,డిసెంబర్ 10,( తరంగాలు)**
మండల స్థాయి సీఎం కప్ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ నందు మంగళవారం ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భగా ఎంపీడీవో మాట్లాడుతు విద్యార్థులు శారీరక అభ్యాసనం వదిలేసి సెల్ ఫోన్ లకు అలవాటై చెడు ధోరణిలకు లోన్ అవుతున్నారని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఆటలతో మంచి ఒరవడి క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. తద్వారా సోదర భావం మంచి స్వభావం కలిగి ఉండవచ్చని సందేశానిచ్చారు. చదువు ఆటలు రెండు కూడా ఎడ్ల బండి నడవడానికి రెండు ఎద్దులు ఏ విధంగా దోహదపడతాయో ఆటలు చదువులు కూడా విద్యార్థికి ఉపయోగపడతాయని సందేశం ఇచ్చారు. స్కూలు వాతావరణం మంచిగా ఉండాలి. ఒక పద్ధతిని విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. పోరాడే పటిమ తపన విద్యార్థుల్లో పెంపొందించుకోవాలి. సంస్కారం, సభ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, అభివృద్ధి చేసుకోవాలి. విద్యార్థులను ఉద్దేశించి క్రీడల సందర్భంగా ఎంపీడీవో జె క్రాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఓ జి.హరి ప్రసాద్ మరియు ఎం.ఈ.ఓ కాలేరు యాదగిరి , పాఠశాల హెచ్.ఎం సి.హెచ్ వెంకటరమణర్సయ్య, పోలేపాక వెంకటరెడ్డి, పీడీలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, డి. విజయ్ చందర్, పద్మ, ప్రణయ్ ప్రభు, పి ఈ టి లు రవి, మధు, లలిత, తారక స్రవంతి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం విలేజ్ గ్రామంలోబొడ్రాయి ప్రతిష్టాపక మూడవ వార్షికోత్సవ మహొత్సవం





**కేసముద్రం , డిసెంబర్ 10,( తరంగాలు)**
కేసముద్రం విలేజ్ గ్రామంలో గ్రామ దేవతల బొడ్రాయి ప్రతిష్టాపన మూడవ వార్షికోత్సవం కార్యక్రమం మొదటిరోజు అంగరంగా వైభవంగా దిగ్విజయంగా కొనసాగింది బుధవారం ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించడంతో ఈ వార్షికోత్సవ కార్యక్రమం ముగియనుంది, జలాభిషేకం కార్యక్రమానికి కేసముద్రం విలేజ్ గ్రామ ప్రజలు మహిళలు గ్రామ ఆడపడుచులు కుల మత అనే భేదభావం లేకుండా భక్తిశ్రద్ధలతో జలాభిషేకం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని భక్తి శ్రద్ధలను చాటుకుని విజయవంతం చేయడం జరిగినది, అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహా హోమం కార్యక్రమం జరగగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది,


# ఏఎన్సీ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**-పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
సర్కారు దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని అన్నారు. మంగళవారం పినపాక పిహెచ్సి పరిధిలోగల పాతరెడ్డిపాలెం ఏఎన్సీ కేంద్రాన్ని పరిశీలించారు. గర్భిణీ లను గుర్తించి ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. వారికి వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆరోగ్య జాగ్రత్తలు వివరించాలని డాక్టర్ దుర్గాభవాని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య



**కేసముద్రం,డిసెంబర్ 10, (తరంగాలు)**
కన్నతల్లి మరణించడంతో తీవ్ర మనోవేదనకు గురై కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అమీనపురంలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం అమీనాపురం గ్రామానికి చెందిన మహేశ్వరం కాళిదాసు(30) తన తల్లి అయిన విజయలక్ష్మి నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోగా,అప్పటి నుండి కాళిదాసు మనోవేదనకు గురై మంగళవారం రాత్రి అతని ఇంటిలోనే ఉరి వేసుకుని మరణించాడు.కాళిదాసు తండ్రి అయిన మహేశ్వరం వేణుమాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.


# సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారి





**జఫర్గఢ్ డిసెంబర్ 10(తరంగాలు ):**
మండలలోని తిమ్మంపేటగ్రామం లో జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ లో సిఎం కప్ ను ఆటల పోటీలను లాంఛనంగా ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రాధా కిషన్ . ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ ఓశంకరయ్య , ఎంపీడీఓ సుమన్ , ప్రధానోపాధ్యాయురాలు , గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ సారంగపాణి , పంచాయతి కార్యదర్శి ప్రశాంత్, డి.హరిత తిమ్మంపేట పీడీ డాక్టర్ .రాము, జాఫర్గడ్ పీడీ , మండల ఎస్ జి యఫ్ ఐ సెక్రటరీ ఎ . సాయి కుమార్ పీడీ , కునూరు, శ్రీధర్ పి ఈ తమ్మడపల్లి జి లు మరియు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో 15 వ రోజుకు చేరిన అన్న ప్రసాద వితరణ





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 10(తరంగాలు)**
మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 21 వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను మంగళవారం పూజా కార్యక్రమంలో పులిమేడు ఆశ్రమ గురుస్వాములు దేశిడి శేఖర్ రెడ్డి గోదాల జానకి రామ్ రెడ్డి స్వాముల ఆధ్వర్యంలో స్వామి వారి పూజలో మిర్యాలగూడ ఫర్టిలైజర్స్ అధ్యక్షులు తెడ్ల జోహార్ పాల్గొని అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించారు సుమారు 1500 మంది అయ్యప్ప స్వాములు మరియు శివ స్వాములు ఆంజనేయ స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో గుడిపాటి నవీన్ బండారు కుశలయ్య మరియు గంట సంతోష్ రెడ్డి మరియు నేతాజీ కూరగాయల మార్కెట్ వారి సహకారంతో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు,25 వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, గురుస్వాములు నాయుడు నాగరాజు బాలు సుబ్బారెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి, లవ ప్రసాద్ నగేష్ మిత్ర నరసింహారావు హరీష్ నవీన్,మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**25 క్వింటాలబియ్యం,ట్రాలీ ఆటో సీజ్**

**ఎస్ఐ సురేష్**



**నర్సింహులపేట, డిసెంబర్ 10 తరంగాలు**
నర్సింహుల పేట మండలంలోని పెద్ద నాగారం ఊరు శివారు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ట్రాలీ ఆటోను తనిఖీ చేయగా అందులో పిడిఎఫ్ బియ్యం, ఉండడంతో ఆటోలో బియ్యం తరలిస్తున్న మూడ్ నరేష్, జాటోత్ సురేష్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు

## పంజాబ్ విమానాశ్రయం లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు స్వాగతం పలికిన ఆ రాష్ట్ర కార్పొరేషన్ అధికారులు



పాలేరు ఆర్సీ.10 డిసెంబర్ (తరంగాలు).
పంజాబ్ రాష్ట్రంలో గిడ్డంగుల సంస్థ కు సంబంధించిన వివిధ అంశాలపై పరిశీలన మరియు నిర్వాహణ గురించి. అధ్యయనం చేసేందుకు వెళ్లిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పంజాబ్ విమానాశ్రయం లో ఆరాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ స్వాగతం పలికారు..రాయల నాగేశ్వరరావు ,వెంట గిడ్డంగుల సంస్థ ఎండీ కొర్రా లక్ష్మీ.జనరల్ మేనేజర్ ఉన్నారు..

## ధైర్యమే విజయానికి తొలిమెట్టు - హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ వెంకన్న నాయక్





పాలేరు ఆర్సీ.10డిసెంబర్ (తరంగాలు).
విద్యార్థుల విజయానికి ధైర్యమే తొలిమెట్టని, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా పట్టు విడవకుండా ప్రయత్నిస్తే విజయం తప్పకుండా సొంతమవుతుందని, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న నాయక్ వివరించారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి నందు విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గార్ల మండలంలో అత్యంత పేద కుటుంబంలో జన్మించిన తాను ధైర్యంతోనే ఒక్కొక్క అడుగు వేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగానని, ఈరోజు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇంగ్లీష్ మీడియం లో చదివే విద్యార్థులు భయపడకుండా ఇంగ్లీష్ ను ఎదుర్కోవాలని వివరించారు. ఆ ధైర్యమే జీవితంలో ఎదగడానికి సహకరిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విమానయాన శాఖ లో మరియు ఎయిర్ పోర్టులో ఉండే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ప్రతినెల తన వేతనంలో 30% ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కలిసి వారితో మాట్లాడేందుకు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రెండు గంటల పాటు విద్యార్థులకు జీవిత లక్ష్యాల గురించి, వాటిని చేరుకోవడానికి చేయాల్సిన కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఆర్.విక్రమ్ రెడ్డి ఉపాధ్యాయులు రాజ శేఖర్, నాగేశ్వరరావు ,స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు





చెన్నూర్, డిసెంబర్ 10. (తరంగాలు)
ఈ రోజు ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ ఆదర్శ్ వర్ధన్ అదేశాలమేరకు, చెన్నూర్ పట్టణం లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పరిశిలించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులతో స్కూళ్లలో ఫుడ్ గురించి వాటర్, వాష్ రూమ్స్, బెంచెస్ ఎలా ఉన్నాయి. అని తెలుసుకున్నారు. స్థానిక ప్రభుత్వ స్కూల్లో వాటర్ ప్రాబ్లమ్ ఉందని, విద్యార్థులు తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాట్లాడుతూ.. వాటర్ ప్రాబ్లం గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ చెన్నూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ జంగపల్లి సంజయ్, చాకినారపు చిరంజీవి, చెన్నూరి అజయ్, సూధుల సందీప్, మాచర్ల చరణ్, జంగమ రవికాంత్, అట్టెం నాని, మిర్యాల కరణ్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ తిరుపతి రావు





కేసముద్రం, డిసెంబర్ 10, (తరంగాలు)
పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు కేసముద్రం పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను అయన పరిశీంచారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగింది అన్నారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నిజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే అధికారుల నుండి క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు. ఈ తనిఖీల్లో రూరల్ సీఐ సరవయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ రాజ్,తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరు పట్టణంలో అక్రమంగా ఇంటి నెంబర్ల దందా





**-ముడుపులు అందుకొని ఖాళీ స్థలానికి తప్పుడు ఇంటి నెంబరు కేటాయింపు**
**-మున్సిపల్ అధికారుల నిర్వాకానికి మూడేళ్లుగా అమాయకుడి న్యాయ పోరాటం**
**-పిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదంటూ ఆవేదన**

చెన్నూర్, డిసెంబర్ 10. (తరంగాలు)
చెన్నూరు మున్సిపాలిటీలో అక్రమ ఇంటి నెంబర్ల దందా జోరుగా సాగుతోంది. బదిలీపై వెళ్లిన అధికారులు తప్పుడు పద్దతిలో కేటాయించబడిన ఇంటి నెంబర్ల వ్యవహారం ఒక్కొక్కటిగా బయటకు వస్తుండగా వారి స్థానంలో విధుల్లోకి వచ్చిన అధికారులు అట్టి ఇంటి నెంబర్లను రద్దు మాత్రమే చేసి తప్పుడు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మున్సిపాలిటీలో అక్రమ ఇంటి నెంబర్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఇదే తరహాలో మూడేళ్ళ క్రితం ముడుపుల ఆశతో మున్సిపల్ అధికారులు చేసిన నిర్వాకానికి మూడేళ్లుగా ఓ అమాయకుడు న్యాయ పోరాటం చేస్తున్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్య అనే వ్యక్తి తన కొడుకు పేరున మూడేళ్ళ క్రితం కరీంనగర్ కు చెందిన బొడ్ల శ్రీరాములు అనే వ్యక్తి నుండి సర్వే నెం 992/A/1B1/2లో గల మూడున్నర గుంటల ఖాళీ స్థలం కొనుగోలు చేయగా, అట్టి ఖాళీ స్థలానికి బొడ్ల సత్యనారాయణ అనే వ్యక్తి పేరున 7-15/1 A ఇంటి నెంబరు మంజూరై ఉందని తెలిసి ఖంగు తిన్నాడు. ఖాళీ స్థలానికి ఇంటి నెంబరు ఎలా మంజూరు చేయబడిందని భాదితుడు భద్రయ్య మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందించగా, స్థలానికి సంబందించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండానే బొడ్ల సత్యనారాయణ తప్పుడు పద్దతిలో ఇంటి నెంబరు పొందినట్లుగా గుర్తించారని, అదే తప్పుడు ఇంటి నెంబరును ఆధారంగా చేసుకొని బొడ్ల సత్యనారాయణ కొడుకుకు దానం ఇచ్చినట్లుగా ఒక రిజిస్ట్రేషన్, అదే ఇంటి నెంబరు ఆధారంగా మరో అమాయకుడికి విక్రయించాడని, అయినా అధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేశారని, మూడేళ్లుగా అతనిపై చర్యలు తీసుకొని తప్పుడు పద్దతిలో కేటాయించబడిన ఇంటి నెంబరు రద్దు చేయాలని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో లేదంటూ భాదితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

భాదితుడు భద్రయ్య,

**అధికారులు పట్టించుకొని న్యాయం చేయాలి**
– బాసింగాల భద్రయ్య, భాదితుడు

అధికారులు చేసిన తప్పుకు మూడేళ్లుగా న్యాయం కోసం పోరడుతూ మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. తప్పుడు పద్దతిలో ఖాళీ స్థలానికి ఇంటి నెంబరు కేటాయించినట్లు అధికారులు గుర్తించినప్పటికీ అట్టి ఇంటి నెంబరును రద్దు చేయకుండా వారు చేసిన తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి ఇంటి నెంబరు రద్దు చేసి న్యాయం చేయాలి.

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం**
– మురళీకృష్ణ, చెన్నూరు మున్సిపల్ కమీషనర్

నేను ఇటీవలే బదిలీపై వచ్చాను. తప్పుడు ఇంటి నెంబరుకు సంబందించి ఎలాంటి పిర్యాదు మాకు అందలేదు. వ్రాతపూర్వకంగా పిర్యాదు చేస్తే విచారణ జరిపి తప్పక చర్యలు తీసుకుంటాం.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం



శేరిలింగంపల్లి డిసెంబర్ 10. (తరంగాలు)
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్చినందుకు నిరసనగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు నేడు శేర్లింగంపల్లి నియోజకవర్గం గోవింద్ హొటల్ చౌరస్తా ఎల్లమ్మ బండ పోయే రోడ్డు దగ్గర తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం చేసి నిరసన తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి నీ చూడగానే చేతులెత్తి దండం పెట్టే విధంగా ఉండాలి కానీ ఇలా ఒక పేదరాలిగా చూపించడం రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం మన తెలంగాణ ఉద్యమకారులు సాహితీవేత్తలు రచయితలు అందరూ వారి ఊహల్లో వారి కవిత్వాల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా చిత్రించిన రూపం, ఉద్యమంలో నుంచి పుట్టిన రూపం తెలంగాణ తల్లి తెలంగాణ తల్లి నెత్తిపైనున్న కిరీటంలోని వజ్రం ఈ గడ్డమీద పుట్టినది అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నామైన ఆడపడుచుల ఆత్మగౌరవానికి చిహ్నామైన బతుకమ్మ, చేనేత వస్త్రాలకు నిలయమైన తెలంగాణ గడ్డకు చిహ్నామైన తెలంగాణ తల్లి పట్టుచీరను తొలగించడం తెలంగాణ సంస్కృతి పైన దాడి చేయడం కెసిఆర్ గారు సీఎం అయిన మొదటి రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, ఈరోజు సెక్రటేరియట్లో పెట్టిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీభవన్ కు పంపుడు ఖాయం అని మహిళలకు ఇచ్చిన గ్యారంటీలు పూర్తి చేయకుండా వారిని మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోగా అవి నెరవేర్చమని అడిగినందుకు మహిళలపై దాడులు చేయడం సబబు కాదని అన్నారు నిన్ననే ఆశ వర్కర్లను మగ పోలీస్ వాళ్లతోటి కొట్టించడం మహిళలకు గౌరవం ఇవ్వకుండా కౌరవ పాలన సాగిస్తున్నారని రేవంత్ రెడ్డి మీ పద్ధతి మార్చుకోకపోతే త్వరలోనే మహిళలు అందరూ ఏకమై మరో ఉద్యమానికి దారితీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మల సంతోష్ రావు, మాచర్ల భద్రయ్య, గొట్టిముట్ల పెద్ద భాస్కరరావు, ఎర్రవెల్లి సతీష్ రావు, రాములు గౌడ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వాకం

**-దళితుల పట్ల ఇంత నిర్లక్ష్యమా**
**-మెరుగైన వైద్యం కోసం వస్తే వాసన వస్తున్నారని బయటకి వెళ్ళగొట్టిన డ్యూటీలో ఉన్న డాక్టర్లు**
**-దూర్కే మోహన్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి**





**చెన్నూర్, డిసెంబర్ 10. (తరంగాలు)**
మంచిర్యాల జిల్లా నెన్నెల గ్రామానికి చెందిన లింగంపల్లి చంద్రయ్య. తండ్రి పేరు రాజం దళిత సామాజిక వర్గానికి చెందిన వారు నిన్న సాయంత్రం 11 గంటల సమయంలో అకస్మాత్తుగా కాలు జారి కింద పడిపోయాడు. ముందు బాగన ప్రక్కటేముకలకు బలమైన గాయం కావడంతో నడి రాత్రి అంబులెన్స్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు ఎక్స్రే తీశారు. బలమైన గాయాలు తగలడంతో నొప్పి తీవ్రంగా ఉన్నందున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్లో సిటీ స్కానింగ్ తీయించాలని రెఫర్ చేయడం జరిగింది. ఈరోజు ఉదయం 11:30 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్ళటం జరిగింది. ఓపి స్లిప్పు రాయించుకొని క్యూలో నిలబడడం జరిగింది డ్యూటీలో ఉన్న డాక్టరు మీరు వాసన వస్తున్నారు వెళ్లిపోండి అని గెంటేయడం జరిగింది సార్ మాకు భరించలేని నొప్పి వస్తుంది బెల్లంపల్లి కి వెళ్ళాము అక్కడ డాక్టర్లు పరీక్షించి సిటీ స్కానింగ్ తీయించాలని రిఫర్ చేశారు అంటే నీకేం కాలేదు బాగానే ఉన్నామని వాసన వస్తున్న వెళ్లిపోండి అని బలవంతంగా గెంటేయడం జరిగింది అంత నొప్పితో క్యూలో ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో వ్యవహరించకుండా దళితుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించి డ్యూటీ డాక్టర్ పై జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి. విచారణ జరిపి వీధుల్లోనిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపీఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. వెంటనే పేషెంట్ కి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వం, అధికారులను హెచ్చరించడం జరిగింది.

# సిపిఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి:

**-సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు ..**




**పాలేరు ఆర్సీ .10డిసెంబర్. (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం లో ఈ నెల 12వ ఖమ్మం రూరల్ మండలం లోని ఎదులాపురం గ్రామంలో జరిగే సిపిఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ,సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు ,జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్, బుగ్గవీటి సరళ పాల్గొంటున్నారు. డివిజన్ మహాసభకు ఎంపికైన ప్రతినిధులు, తప్పకుండా ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు ధరించి గురువారం ఉదయం 9 గంటలకు సమయపాలన పాటించి ఎదులాపురం గ్రామానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన చెన్నారావుపేట మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**చెన్నారావుపేట డిసెంబర్ 10 (తరంగాలు)**
గ్రామీణ యువతలో సమైక్య స్ఫూర్తి కి క్రీడలు దోహదంచేస్తాయి: చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ.క్రీడలతో శారీరక, మానసిక వికాసం: తహసిల్దార్ ఫణి కుమార్.పరిపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు దోహదం: ఎంపీడీవో శ్రీవాణిచెన్నారావుపేట మండలం సిద్ధార్థ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగాప్రారంభంఅయినాయి.ముఖ్య అతిథిగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, అతిథులుగాతహసిల్దార్ ఫణికుమార్. ఎంపీడీవోశ్రీవాణి, ఎస్సై రాజేష్ రెడ్డి, ఎంఈఓ బైరి సరళ, సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి, జిల్లా పరిశీలకులు లింగమూర్తి హాజరయ్యారు. చెన్నారావుపేట మండలస్థాయి సీఎం కప్ క్రీడల ప్రారంభసమావేశంలోముఖ్యఅతిథిగా హాజరైన చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.బాలకృష్ణ, మాట్లాడుతూ గ్రామీణ యువతలో సామూహికత ను, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు మండల స్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మరియు మానసిక స్థితిమెరుగుపడుతుందని గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను గుర్తించి వారికి జాతీయ, అంతర్జాతీయస్థాయిలోఅవకాశాలు కల్పించడం సీఎం కప్ క్రీడల ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈపోటీలు నాలుగు దశలుగా జరుగుతాయని



గ్రామ స్థాయి పోటీలు: డిసెంబర్ 7-8 తేదీల్లో ఆయా గ్రామాల్లో నిర్వహించారని,మండల స్థాయి పోటీలు: డిసెంబర్ 10-12 తేది లలో,జిల్లా స్థాయి పోటీలు డిసెంబర్ 16-21 తేది లలో అనంతరం రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. తహసిల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక మానసిక వికాసం పెంపొందు తుందని, గ్రామాల్లోని యువత శారీరక వికాసం కొరకు ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించాలనికోరారు. ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని. సెల్ ఫోన్ గేమ్ లకు స్వస్తి చెప్పాలని, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. సీఎం కప్ క్రీడల జిల్లా పరిశీలకులు లింగమూర్తి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ప్రతిభగల క్రీడాకారులను వెలికితీసే లక్ష్యంతో సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం తగిన సహాయం చేస్తుందని తెలిపారు.ఎస్సై జి. రాజేష్ రెడ్డి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడల పైన దృష్టి సారించాలని, క్రీడల ద్వారా ఐక్యత పెంపొందుతుందని తెలిపారు.ఎంఈఓ బైరి సరళ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకి పాఠశాలల్లో క్రీడా పీరియడ్ ఉంటుందని,విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు.సిద్ధార్థ విద్యా సంస్థలు అధినేత కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించడం సంతోష దాయకమన్నారు. క్రీడాకారులు తగిన ఫిట్ నెస్ పెంపొందించుకొని క్రీడలలో పాల్గొనాలని, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని కోరారు.ఉప్పరపల్లి హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న నేతృత్వంలో వ్యాయామ ఉపాధ్యాయులు బిక్షపతి ,రమేష్కమలమ్మ ,మంజుల ,నరసింహ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలనునిర్వహించారు. ఉప్పరపల్లి, జల్లి, అమీనాబాద్, పాపాయిపేట, అమృతండా, కేజీబీవీ చెన్నారావుపేట, సిద్ధార్థ గురుకులం చెన్నారావుపేట గ్రామాల నుండి జట్లు క్రీడల్లో పాల్గొన్నాయి.

## కాంగ్రెస్ సర్కారు చేసిన అపచారానికి నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం



**పాలేరు ఆర్సీ.10డిసెంబర్(తరంగాలు)**
పాలేరు నియెజకవర్గం లో మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య . పాలాభిషేకం నిర్వహించారు...

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి రవీందర్.



**చెన్నారావుపేట డిసెంబర్ 10 (తరంగాలు)**
చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ నర్సంపేట ఏసీపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం డీసీపీ రవీందర్ సందర్శించారు .తనిఖీల్లో భాగంగా స్టేషన్ లోని పలు రకాల రికార్డులను, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఇన్చార్జ్ సిఐ సాయి రమణ చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నర్సంపేట నియోజకవర్గ స్థాయి కార్యశాల







**నర్సంపేట డిసెంబర్ 10 (తరంగాలు)**
మంగళవారం రోజుననర్సంపేట పట్టణం వాసవి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 జిల్లా కో-రిటర్నింగ్ ఆఫీసర్ గుడిపూడి రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన లిసంస్థానత ఎన్నికల పర్వం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వేముల నరేందర్ రావు గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నర్సంపేటలో నియోజకవర్గంలో27వేలపైచిలుకు సభ్యత్వాలు జరిగాయని ఇందుకోసం కష్టపడ్డ ప్రతి ఒక్క భారతీయ జనతాపారీ కుటుంబసభ్యులకు అభినందనలు తెలియజేశారు. అదే ఉత్సాహంతో ఈనెల 15వ తేదీ వరకు బూత్ కమిటీలను 100% పూర్తిచేసి మండల ఎన్నికల పర్వం కుఅర్హతసాధించాలనితెలియజేశారు. అలాగే క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునే వారు కనిసం 25 మందిని పార్టీ సభ్యత్వాన్ని ఇప్పించి క్రియాశీల సభ్యత్వం పొందాలని తెలియజేశారు. అనంతరం వారు బూత్ కమిటీల అర్హత మరియు క్రియాశీల సభ్యత్వ దరఖాస్తులను పరిశీలించి తదుపరి చేయవలసిన కార్యాచరణను మండల అధ్యక్షులకు మండల ఎన్నికల అధికారులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస జిల్లాక్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి ఎరుకల రఘునా రెడ్డి జిల్లా సంస్థగత ఎన్నికల కో-రిటర్నింగ్ ఆఫీసర్ గడ్డల కుమార్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికాం్రప్రతినిధి గడ్డం ఆంజనేయులు దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ట రామచంద్ర రెడ్డి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ గారు, బోడ గొల్య నాయక్ రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు.రాజేందర్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపల్లి రాజు గూడూరుసందీప్ నల్లబెల్లిమండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి రాముదు గ్గొండిమండలం ప్రధాన కార్యదర్శి చల్ఫూరి రాజు గారు, ఖానాపూర్ మండలం నాయకులు రాధారపు అశోక్ యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు అలాగే వారితోపాటు మండల ఎన్నికల ఇన్చార్జీలు, సహ ఇంచార్జీలు,జిల్లానాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# కుంట్లూర్ పెద్ద చెరువు వద్ద హైడ్రా అధికారుల పరిశీలన





**-కుంట్లూరు గ్రామస్తుల ఫీర్యాదు పై చెరువు వద్ద సర్వే**

**-కబ్జాదారుల్లో మొదలైన గుబ్బులు**

**-అప్పుడే రాజకీయ నాయకుల పైరవీలు మొదలు**

హయత్ నగర్ డిసెంబర్ 10 (తరంగాలు)
అబ్దుల్లా పూర్ మెట్ మండలం కుంట్లూర్ గ్రామ పరిధి పెద్ద చెరువు కబ్జా కు గురైనట్లుగా హైడ్రా అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో మంగళ వారం నాడు హైడ్రా అధికారులు పెద్ద చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు, పెద్ద చెరువు కబ్జా కు గురైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు చెరువు ప్రాంతాన్ని సర్వే చేయించేందుకు చర్యలు చేపట్టి సర్వే పనులను ప్రారంభించారు. చెరువు ఎంత మేర ఆక్రమణకు గురైంది అనే విషయాన్ని సర్వే పూర్తి అయిన అనంతరం అధికారులు ప్రకటించనున్నారు. కాగా చెరువు భూమిపరిధిలో కబ్జా చేసిన వరిలో అప్పుడే గుబ్బులు మొదలైనట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా రాజకీయ కోణంలో సైతం కబ్జా చేసిన వారు తమకు అనుకూలంగా వెసులుబాటు చేసుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది,రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో సర్వే సర్వే నెంబర్ 185 కుంట్లూరు రెవిన్యూ పెద్ద చెరువు సుమారు 95 ఎకరాలు ఉండేది , పెద్ద చెరువు ఎఫ్టీఎల్ బాఫర్ జోన్ చెరువు శిఖాన్ని ఆక్రమించి పెద్ద రోడ్ ను కిలోమీటర్ వేసుకున్న పెద్ద అంబరపేట మున్సిపల్ కు చెందిన ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు దీంతో స్థానిక సిపిఐ పార్టీ తో పాటు కుంట్లూరు గ్రామ ప్రజలు ఇతరులు కలిసి హైడ్రా కు ఇచ్చిన పిర్యాదు మేరకు మంగళ వారం నాడు కబ్జా కు గురైన పెద్ద చెరువులో సర్వే ను నిర్వహించారు, కబ్జాకు గురైన చెరువు భూమి పై ఎలాంటి రాజకీయ వత్తుడులకు లోనుకాకుంటా కుంట్లూరు పెద్ద చెరువు ను కాపడాలని సిపిఐ నాయకులు డిమాండు చేశారు, ఈ సందర్భంగా అక్రమణకు గురైన చెరువును పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హరిసింగ్ నాయక్ ,సైదులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు,

# భువనగిరి స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**-భువనగిరి ఎమ్మెల్యే ను కలిసిన రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగ సంఘాల నేతలు**



యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 10 (తరంగాలు)
భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళ వారం నాడు కలిసిన రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో భువనగిరి ఎ మ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి స్థానిక పరిశ్రమలలో స్థానికులకు 75% రిజర్వేషన్ చట్టం చేయడం లో కృషి చేయాలని అభ్యర్ధించారు,ఈ రిజర్వేషన్ చట్టం కోసం సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు , ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సుధాకర్ నాయక్ సంగీత రెడ్డి లు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరి ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లిటీ సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే



పెద్ద అంబర్ పేట్, డిసెంబర్ 10 (తరంగాలు)
పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధి లోని సదాశివ ఎవెన్స్ లో మంగళ వారం నాడు జరిగిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గం ఎంఎల్ ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. కాగా ఈ మహా పడి పూజ కార్యక్రమం ను చండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంట సత్యం గురు స్వామి స్వగృహం సదాశివ ఎవెన్స్ లో జరిగిన శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పూజను ఘనంగా నిర్వహించారు,

# మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ



హైదరాబాద్, డిసెంబర్ 10 (తరంగాలు)
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి మంగళ వారం నాడు స్థానిక ఎమ్మెల్యే పీఏసీ ఛైర్మన్ రేకెపూడి గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం మెనూ ను పరిశీలించి, విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంను వడ్డించిన పీఏసీ ఛైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు. తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ అండ్ డవలపర్స్ బిజినెస్ మీటింగ్..

**ముఖ్య అతిధిగా మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్..**



మేడిపల్లి, డిసెంబర్ 10 (తరంగాలు)
మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచర్ల లో గల తులిప్ గ్రాండ్స్ హోటల్ లో శ్రీ సిద్ధివినాయక ప్రాపర్టీస్ అండ్ డవలపర్స్ వారి మార్కెటింగ్ టీమ్ కు బిజినెస్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ పాల్గొని అసోసియేషన్స్ కు మార్కెటింగ్ మెలుకువలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక డవలపర్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సిటీ చుట్టూ అన్ని హైవే లలో వెంచర్లలో ప్లాట్స్ తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ డైరెక్టర్స్ జి.బలరాం రెడ్డి, డి. శరత్ బాబు, మార్కెటింగ్ చీఫ్ తానియా, మార్కెటింగ్ ప్రెసిడెంట్ జైపాల్ నాయక్, మార్కెటింగ్ డైరెక్టర్స్, టీమ్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ విజేతలకు బహుమతులు






మేడిపల్లి, డిసెంబర్ 10 (తరంగాలు)
సీఎం కప్ 2024 క్రీడోత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మేయర్ అమర్ సింగ్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ మేరకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు మేయర్ అమర్ సింగ్ బహుమతులు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రీడా స్పూర్తిని నిపడానికి పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు యాసారం మహేష్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను పండుగలా చూడండి



సూర్యాపేట డిసెంబర్ 10 (తరంగాలు)
పండుగ వస్తే ఎంత ఆనందంగా ఉంటామో పరీక్షలను సైతం అదే పండుగలా చదివి పరీక్షల్లో రాణించాలని కవి,రచయిత,గాయకుడు ,భవిష్య విద్యాసంస్థల ఏకానమిక్ డీన్ కొంపల్లి దశరథ అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పబ్లిక్ స్కూల్ నందు విద్యార్ధులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడొద్దని భయపడితే చదివింది మర్చిపోతారని తెలి పారు. ఇష్టంగా చదివి పరీక్షలు రాసేటప్పుడు ప్రశాంతమైన మనసుతో ఉండాలని పండుగ సమయాల్లో ఏ విధంగా ఉత్సాహంగా ఉంటామో పరీక్షల సమయంలో అదే విధంగా ఉంటే ఎప్పుడో చదివిన విషయాలు సైతం గుర్తుకు వస్తాయన్నారు. కావున పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పబ్లి క్ స్కూల్ శేష గారి నరేష్, నామాల గురుమూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈటీవీ డీ2 లో విన్నర్ గా గెలిచినా జానూ లైరి కి ఘన సన్మానం,



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 (తరంగాలు)
సూరారం వి ఐ పి ఫంక్షన్ హాల్లో ఈ టివి డీ2 షోలో విన్నర్ గా గెలిచినా జానూ లైరికి రామ్ ఈవెంట్స్ ప్రోప్రేటర్ మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన నిర్వహించారు. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ లో మొట్ట మొదటి సారిగా జానూ లైరి ఫోల్క్ డాన్స్ లలో పాల్గొని ఈ రోజు సినీ ఇండస్ట్రీ లోనే మన తెలంగాణ బిడ్డగా ఈటీవీ డీ2 లో విన్నర్ గా గెలవడం చాలా గొప్ప విషయమని సంతోషకరమణి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ శ్రీనన్న, దరువు అంజన్న, గజ్వేల్ వేణు, అంతడుపుల నాగరాజు, రేలారే గంగ,మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్,తదితరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ ను కలిసిన భువనగిరి ఎంపీ

**-పత్తి కొనుగోళ్లల్లో రైతులను ఇబ్బంది పెడుతున్న సీసీఐ**

**-చర్యలను తీసుకోవాలని వినతి**



యాదాద్రి భువనగిరి జిల్లా, డిసెంబర్ 10 (తరంగాలు)
కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు టెక్స్ టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ లను మంగళ వారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లలో సీసీఐ రైతులను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లారు,అవాంతరాలు లేని కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అడ్డంకులు పెడుతోందని ఆయన ఆరోపించారు,నాణ్యమైన సరఫరా విధానం మొదలైన వాటి పేరుతో పేద, చిన్న మరియు సన్న కారు రైతులలో ఆందోళన కలిగిస్తుందని కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రులకు స్పష్టం చేశారు.పత్తి నాణ్యత భారత ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలపై ఆధారపడి ఉంటుంది. రైతులకు సరఫరా చేసే విత్తనాలలో పత్తి నాణ్యత అనేది ఒక అంశం కాబట్టి నాణ్యతను నిర్ణయించడంలో రైతులకు ఎలాంటి పాత్ర ఉండదని కావున , పత్తి కొనుగోళ్లలో అవాంతరాలు సృష్టించి, రైతులను సీసీఐ ఇబ్బంది పెట్టకుండా చూడాలని కేంద్ర మంత్రులను ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి కోరారు, ఈ మేరకు ఆయన కేంద్ర వ్యవసాయ మంత్రి కి వినతి పత్రాన్ని అందజేశారు, అలాగే రైతు సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కోరారు,

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# కుంట్లూర్ లో జరిగిన సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం






**హయత్ నగర్, డిసెంబర్ 10 (తరంగాలు)**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు గ్రామ సిపిఐ శాఖ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళ వారం నాడు నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు మాట్లాడుతూ మండలంలో సిపిఐ పార్టీ సభ్యత్వాలను భారీగా నమోదు చేయించాలని కోరారు. పార్టీకి మండలంలో ఉన్న ఆదరణను గుర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటుగా పార్టీ సభ్యత్వాలను చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్, కుంట్లూరు శాఖ కార్యదర్శి బిక్షం నాయక్, లింగస్వామి, దేవరాజ్, సరి లాల్ నాయక్, మధు, శంకర్ నాయక్, నీలా,తదితరులు పాల్గొన్నారు,

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఉప కులాల వర్గీకరణపై విచారణ

**-బహిరంగ విచారణ నిర్వహించిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్**




**రంగారెడ్డి డిసెంబర్ 10 (తరంగాలు)**
పూర్వ రంగారెడ్డి జిల్లాలోని షెడ్యూల్ కులాల విచారణ కమీషన్ మంగళ వారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉప కులాల వర్గీకరణ అధ్యయనంకు బహిరంగ విచారణను రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్. జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 59 ఉప కులాలకు చెందిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ వారు మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం నివేదిస్తామని షమీమ్ అక్తర్. ప్రతిమా సింగ్ లు తెలిపారు. కాగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉప కులాలకు సంబంధించి భారీగానే దరఖాస్తులు విచారణ కమీషన్ అధికారులకు వచ్చాయి,

# కావాలనే లోకసభ ను వాయిదాలు వేస్తున్నారు.

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్ డిసెంబర్ 10 (తరంగాలు)**
ప్రతిపక్షాలు( ఇండియా కూటమి) ఎంపీలు లోక్ సభను నడిపించాలని ముందుకు వెళ్తుంటే కావాలని స్పీకర్ సభను వాయిదా వేస్తున్నారని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు, ఆయన మంగళ వారం లోక్ సభ వెలుపల మీడియాతో మాట్లాడారు.అధికార పార్టీ ఎంపీలకు అవకాశం ఇచ్చి వాళ్ళ తోటి ప్రతిపక్షాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంగళ వారం కూడా సభ నడవకుండా వాయిదా వేశారని ఇది దుర్మార్గ చర్యగా కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు,కావాలని సభను వాయిదా వేయడం జరిగిందన్నారు,ఇండియా కూటమి ఎంపీల వల్లనే సభ వాయిదా వేయడం జరుగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు,ఎన్డీఏ ప్రభుత్వానికి హౌస్ నడిపించాలని ఉద్దేశం లేదన్నారు,శీతాకాల సమావేశాలలో ఆదాని ఇష్యూ, సంబల్ అంశం గాని చర్చ చేయొద్దని ఉద్దేశమే వాళ్ళదని ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు,ప్రశ్నోత్తరాలు సమయం నడపాలని మేము ఎంత ప్రయత్నం చేసినా నడవకుండా వాయిదా వేస్తున్నారని ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు,

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో తెలంగాణ చరిత్ర, అస్తిత్వం పై సీఎం రేవంత్ రెడ్డి దాడి...

**-కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...**




**కూకట్ పల్లి డిసెంబర్ 10 (తరంగాలు)**
తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో తెలంగాణ చరిత్ర, అస్తిత్వం పై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్చినందుకు నిరసనగా మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం గోవింద్ హోటల్ చౌరస్తా, ఎల్లమ్మ బండ రోడ్డులోని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లినీ చూడగానే చేతులెత్తి దండం పెట్టే విధంగా ఉండాలి కానీ ఒక పేదరాలిగా చూపించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు.తెలంగాణ ఉద్యమకారులు, సాహితీవేత్తలు, రచయితలు అందరూ వారి ఊహల్లో, కవిత్వాల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా చిత్రించిన రూపం ఉద్యమంలో నుంచి పుట్టిన రూపం తెలంగాణ తల్లి నెత్తిన ఉన్న కిరీటంలోని వజ్రం ఈ గడ్డమీద పుట్టిందని మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమైన ఆడపడుచుల ఆత్మగౌరవానికి చిహ్నమైన బతుకమ్మ, చేనేత వస్త్రాలకు నిలయమైన తెలంగాణ గడ్డకు చిహ్నమైన తెలంగాణ తల్లి పట్టుచీరను తొలగించడం తెలంగాణ సంస్కృతి పైన దాడి చేయడం అన్నారు. కెసిఆర్ సీఎం అయిన మొదటి రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, నేడు సెక్రటేరియట్లో పెట్టిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీభవన్ కు పంపించడం ఖాయమన్నారు. మహిళలకు ఇచ్చిన గ్యారంటీలు పూర్తి చేయకుండా వారిని మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోగా నెరవేర్చమని అడిగినందుకు మహిళలపై దాడులు చేయడం సబబు కాదని అన్నారు. ఆశా వర్కర్లను మగ పోలీస్ వాళ్లతోటి కొట్టించడం మహిళలకు గౌరవం ఇవ్వకుండా కౌరవ పాలన సాగిస్తున్నారని రేవంత్ రెడ్డి మీ పద్ధతి మార్చుకోకపోతే త్వరలోనే మహిళలు అందరూ ఏకమై మరో ఉద్యమానికి దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల సంతోష్ రావు, మాచర్ల భద్రయ్య, గొట్టిముట్ల పెద్ద భాస్కరరావు, ఎర్రవెల్లి సతీష్ రావు, రాములు గౌడ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, యశ్వంత్, వాసు, రవీందర్రావు, బాబు,కొండల్ రావు, శేఖర్, రామారావు,ప్రవీణ్, కిరణ్, రాములు, రవి,రమణారెడ్డి,శ్రీనివాస్,రవి, వెంకట్ రెడ్డి, కృష్ణ, కరుణాకర్, రామ్మూర్తి, రాజు, ప్రభాకర్, చానప్పా, రాజు, కుమార్ యాదవ్, శ్రీధర్, సురభి రమేష్ రావు, సాయి గౌడ్, బలస్వామి, చంద్రశేఖర్ గౌడ్, అనిల్, వెంకటేష్, రమేష్ రావు, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్.బి కాలనీలో ఫుట్ పాత్ ఆక్రమణలపై జిహెచ్ఎంసి కొరడా..

**-ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు తొలగింపు...**




**కూకట్ పల్లి డిసెంబర్ 10 (తరంగాలు)**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కె.పి.హెచ్.బి. కాలనీ డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఫుట్ పాత్ ల ఆక్రమణలపై జిహెచ్ఎంసి కొరడా ఝులిపించింది. ఫుట్ పాత్ లను ఆక్రమించు కొన్న షాపులను కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు మంగళవారం తొలగింపు చేపట్టారు. అలాగే టెంపుల్ బస్ స్టాప్ నుండి బ్రాండ్ ఫ్యాక్టరీ వరకు ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారు. రోడ్లను ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై ఒక్కసారిగా జిహెచ్ఎంసి సిబ్బంది కూల్చివేతలకు ఉపక్రమించడంతో స్థానికుల నుండి వ్యతిరేకత ఎదురైంది. షాప్ లో ఉన్న సామాన్లను వెంటనే తొలగించాలని అధికారులు పదేపదే సూచనలు చేసిన వ్యాపారులు వినకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జిహెచ్ఎంసి సిబ్బంది నిర్వాహకులు ఉండగానే షాపులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల వ్యాపారులు కూల్చివేతలు చేపడుతున్న సిబ్బందికి ఎదురు తిరిగారు. ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ఒక్కసారిగా వచ్చి షాపులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండగానే కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేతలు చేపడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సామాన్లు తీసుకునే సమయం ఇవ్వని కారణంగా ఎంతో నష్టపోయామని జిహెచ్ఎంసి అధికారుల పనితీరుపై మండిపడ్డారు. అహంకార ధోరణితోనే అధికారులు మా ఆస్తులను నష్టం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

**-ఇంట్లో మహిళలను దూషించడం పద్ధతి కాదు..ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

షాప్ లు కూల్చిన సందర్భం లో ఒక మహిళ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సతీమణి నీ కూడా దూషించడం పద్ధతి కాదని అలాంటి మాటలను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని ఎవరైనా సరే రాజకీయంగా విమర్శలు చేయడం తప్పులేదు...కానీ రాజకీయాల్లో కి ఇంట్లో మహిళలను... పిల్లల ను తీసుకు వచ్చి దూషించిన ఎడల అది మంచి పద్ధతి కాదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రజల పక్షాన మాత్రమే పోరాడి వారికి అండగా ఉండాలని..ఇటువంటి మాటలు మాట్లాడే వారిని కూడా దయచేసి ప్రోత్సహించవద్దని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు.

# తెలంగాణ తల్లికి పాలు పంచామృతాలతో అభిషేకం చేయండి..

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**



**కూకట్ పల్లి డిసెంబర్ 10 (తరంగాలు)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో బుధవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలను చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ బతుకమ్మని ఆదరించి రాష్ట్రంలో పది సంవత్సరాలుగా కొలుచుకుంటున్న తెలంగాణ తల్లిని విగ్రహాన్ని తీసివేసి బతుకమ్మ లేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వానికి నిరసనగా బుధవారం ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రతి డివిజన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు పూలమాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

# ప్రభుత్వాలు మారితే ప్రజల తల రాతలు మారుతాయి కానీ తెలంగాణ తల్లి విగ్రహం మారదు

**సుధీర్ రెడ్డి**



**ఎల్ బి నగర్ డిసెంబర్ 10 (తరంగాలు)**
ప్రభుత్వాలు మారితే ప్రజల తలరాతలు మార్చాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చిందని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చైతన్యపూరి డివిజన్ పరిధిలోని ప్రబాత్ నగర్ కాలనీలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహనికి జరిపిన పాలాభిషేకం కార్యక్రమంలో ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకాలంలో రూపొందించిన తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చడం జరిగిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తూ చరిత్ర ఆనవాళ్లు నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపూరి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవిముదిరాజ్, త్రివేది,పవన్, జయశ్రీ, గట్టుశ్రీను, రమణారెడ్డి, జలంధర్, నిరంజన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14 న దొడ్డి కొమురయ్య భవనాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

**- సభ ఏర్పాట్లు. ఇతర అంశాలపై సచివాలయంలో మంత్రి ప్రభాకర్ సమీక్ష**

**- సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు. ఉన్నత అధికారులు**

హైదరాబాద్ డిసెంబర్ 10 (తరంగాలు)

ఈనెల 14 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కురుమ సంఘం భవనానికి విద్యుత్ కనెక్షన్ , వాటర్ కనెక్షన్ పూర్తి చేయాలి,అధికారులు సమన్వయం చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు,జన సమీకరణ చేయాలని ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కి కురుమ సంఘం ప్రతినిధులకు మంత్రి ప్రభాకర్ సూచించారు.ఈనెల 14 వ తేదిన నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ వద్ద దొడ్డి కొమరయ్య కురమ సంఘ ఆత్మ గౌరవ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఉప



ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనున్న నేపథ్యంలో ఏర్పాట్ల పై డా,, బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ప్రభాకర్ అధికారులు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.దొడ్డి కొమరయ్య భవన ప్రారంభోత్సవానికి దాదాపు 30 వేల మంది సభలో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించి జన సమీకరణ చేయాలని కురుమ సంఘం ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం కు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వారికి కావాల్సిన వాహనాలను ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సభ స్థల పరిశీలన తదితర వాటిని జిల్లా కలెక్టర్,పోలీస్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. కురుమ సంఘం భవనానికి విద్యుత్ కనెక్షన్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ కనెక్షన్స్ కి సంబంధించిన పేమెంట్ ను జిల్లా కలెక్టర్ చెల్లించాలని సూచించారు. సభ డయస్ ,బరికేడింగ్ , లైటింగ్ ,జనరేటర్ ,పార్కింగ్ తదితర వాటిపై ఆర్ అండ్ బి అధికారులకు సూచనలు చేశారు. స్టేజి డెకరేషన్ బ్యూటిఫికేషన్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ తదితర వాటిపై సూచించారు. ఎల్ఈడి స్క్రీన్ ,బద్రత తో వచ్చేటువంటి ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసులకు ఆదేశించారు. పవర్ సప్లై , సైట్ లెవెలింగ్విప్రూట్ ,పార్కింగ్ ,మెడికల్ క్యాంపు , అంబులెన్స్,సైనింగ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ,తాత్కాలిక మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని నర్సింగి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అన్ని విభాగాలను బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ సమన్వయం చేసుకోవాలని మంత్రి ప్రభాకర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్ , హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ , బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయదేవి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ఐ అండ్ పిఆర్ కమిషనర్ హరీష్ , ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జి ఏం ఆర్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి




నారాయణఖేడ్,డిసెంబర్ 10 (తరంగాలు)

కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన బుగుడాల రాజు కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు జి ఏం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ ఆదేశాల మేరకు సభ్యులు మంగళవారం వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గుజ్జపు శ్రీనివాస్,శ్రీనివాస్ సాగర్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి, నాగిరెడ్డి,పందిరి భద్రయ్య,చింతల రాజు,బొమ్మల బాలరాజ్,నివర్తి, బేతయ్య తదితరులు ఉన్నారు.

## ఎస్.ఎస్.కె పట్కర్ ఖాత్రి సమాజ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్.



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 (తరంగాలు)

షాపూర్ నగర్ ఎస్.ఎస్.కె పట్కర్ ఖాత్రి సమాజ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ దండమూడి లోని వారి నివాస కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ, సభ్యులందరూ వారి సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని, వారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు దగుడు ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ గోరక్ మధు, ప్రధాన కార్యదర్శి మింగి అశోక్, జాయింట్ సెక్రెటరీ పవర్ సతీష్ కుమార్, ట్రెజరర్ పవర్ రాకేష్, సభ్యులు కిషన్, నర్సింగ్, విజయ్ కుమార్, శివకుమార్, మోహన్, సాయి,జగదీష్, అజయ్, శంకర్, శ్రావణ్, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం తెలంగాణను అవమానించడమే.

**-ఆరు గ్యారెంటీ ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.**

**-మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, రైతు బీమా వెంటనే అమలు చేయాలి.**

**-తెలంగాణ ఉద్యమకారుడు, కౌడిపల్లి ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు.**

(మెదక్ జిల్లా డిసెంబర్ 10 (తరంగాలు)

తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీసిందని తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజలకు దూరమయ్యేలా రూపురేఖలు మార్చిందని తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను వేరు చేయడం కాంగ్రెస్ పార్టీ గుర్తును జ్ఞప్తికి తెచ్చేలా అభయహస్తం చూపేలా విగ్రహాన్ని రూపొందించడం




సరికాదన్నారు. వెంటనే తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖలు మార్చినందుకు తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పి యధావిధిగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకోవాలని. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో వర్షాకాలం యాసంగికి సంబంధించి రూ. 15000 జమ చేయాలని రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతినెలా రూ .2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 100% రుణమాఫీ అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రుణమాఫీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, రైతు భీమా అమలు చేయడంతో పాటు మిగిలిన అన్ని ఆరు గ్యారంటీలు అమలు చేయాలని లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పోరాడుతుందని అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు పెండింగ్ ఉన్నాయని వినతి పత్రం అందించడం జరిగింది.

డిసెంబర్ 10 (తరంగాలు)

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్ రోడ్డు నెంబర్ 2 లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పెండింగ్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారిని కలిసి వినతి పత్రం



అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ గారు సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు మంజూరు చేయించి, త్వరలో సీసీ రోడ్డు నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రాజు గౌడ్, శేఖర్, నరసయ్య, అరవింద్ జాగిర్ధార్, సాయి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

నారాయణఖేడ్,డిసెంబర్ 10 (తరంగాలు)

ఈ నెల 14వ తేదీన నారాయణఖేడ్ లోని మున్సిఫ్ కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. క్షనికావేశంలో, చెప్పుడు మాటలు విని,చెడు వ్యసనాలకు బానిసలై, తొందరపాటు నిర్ణయాలతో కేసులు పెట్టుకొని ఏళ్ళు,నెలల తరబడి కోర్టు కేసుల చుట్టు తిరుగుతున్నవారికి కోర్టు చక్కటి అవకాశం కల్పించింది అన్నారు.కేసులు పెట్టిన వారు,శిక్ష అనుభవిస్తున్నవారు ఇరు వర్గాల సమ్మతితో రాజీ చేసుకోవాలి అనుకునేవాళ్లు ఈ నెల 12 నుండి 14 వరకు పోలీసు స్టేషన్కి గానీ, కోర్టుకి గానీ హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి,అట్టి కేసులను పూర్తిగా కొట్టివేయడం జరుగుతుంది అన్నారు.యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు,చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు,భార్యభర్తల,చిన్నచిన్న దొంగతనాలు,అక్రమ ఇసుక, మట్టి,కట్టెలు, మద్యం మరియు ఇతర రవాణా,పేకాట తదితర కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని,కేసును పూర్తిగా కొట్టివేసుకునే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి అవకాశాన్ని మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు అన్నారు.రాజీ కుదుర్చుకోవాలి అనుకునేవాళ్లు ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్కి గానీ,కోర్టుకి గానీ రావాలి అన్నారు.



## వార్షికోత్సవంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి

నారాయణఖేడ్,డిసెంబర్ 10 (తరంగాలు)

మనూర్ మండల తుమ్నూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన పోచమ్మ ఆలయం వార్షికోత్సవం మరియు బోనాల



కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆయనతో పాటు నాయకులు బ్రహ్మానందరెడ్డి, దేవారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,దత్తు రెడ్డి,శేరిఅంజిరెడ్డి,లక్ష్మారెడ్డి,శశిధర్ రెడ్డి,అంజిరెడ్డి, రాజు,విజయ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పశువులను తరలించడంలో విఫలమైన కమిషనర్

నారాయణఖేడ్,డిసెంబర్ 10 (తరంగాలు)

నారాయణఖేడ్ పట్టణంలోని నిజాంపేట్,రాయిపల్లి మరియు కంగ్టి ప్రధాన రహదారులలో ప్రతీ రోజు సుమారు 25 పశువులు 24 గంటలు రోడ్లపై సంచరించడం, నిద్రించడం చేస్తున్నాయి.రోడ్లపై,



చౌరస్తాలలో పశువులు సంచరించడం,నిద్రించడం వల్ల వాహనాదారులు, పాదాచారులు,వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై పలుమార్లు వార్త పత్రికలలో వచ్చిన నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవడం లేరు అనే వాదనలు వినిపిస్తున్నాయి. పత్రికలలో వార్త రాగానే పలాన తేదీలోపు రోడ్లపై నుండి పశువులను తరలించాలని యజమానులకు హెచ్చరించడం తరువాత మరిచిపోవడం ఆనవాయితీగా మారింది.ఎప్పుడో ఒకసారి కొన్ని పశువులను తరలించి దానినే చెబుతున్నారు తప్ప ప్రస్తుతం రోడ్లపై తిరుగుతున్న పశువులను తరలించడం లేరు. ఇప్పటికైనా పశువులను రోడ్లపై నుండి తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కొల్చారంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ



మెదక్ జిల్లా డిసెంబర్ 10 (తరంగాలు)

కొల్చారం మండలంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో మొదటి రోజు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో మండల స్థాయిలో రంగంపేట జట్టు మొదటి స్థానం నిలువగా, అంసాన్ పల్లి జట్టు రెండవ స్థానంలో నిలిచింది, మహిళా విభాగంలో వరిగుంతం మొదటి స్థానంలో నిలువగా, రంగంపేట జట్టు రెండో స్థానం నిలిచినట్టు అధికారులు ప్రకటించారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ క్రీడా పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆయా పాఠశాలల పీఈటీలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


# బిజినెస్

## వాహన ధరలు పెంచిన టాటా, కియా




వాహన ధరలను మరో రెండు సంస్థలు పెంచాయి. ఇప్పటికే మారుతి, హ్యుందాయ్, మహీంద్రాతోపాటు లగ్జరీ సంస్థలైన మెర్సిడెంజ్ బెంజ్, బీఎండబ్ల్యూ తమ వాహన ధరలను 3 శాతం వరకు పెంచగా..తాజాగా ఇదే జాబితాలోకి టాటా మోటర్స్, కియాలు కూడా చేరాయి. ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ఇరు సంస్థలు ప్రకటించాయి.టాటా మోటర్స్ తన ప్యాసింజర్ వాహన ధరలను జనవరి నుంచి అమలులోకి వచ్చేలా 3 శాతం వరకు సవరిస్తుండగా, అదే కియో వాహనధరలు 2 శాతం వరకు పెంచుతున్నట్టు తెలిపింది.


## మోటరోలా నుంచి ఎంట్రీ లెవల్ ఫోన్ మోటో జీ35 5జీ.. ఇవీ డిటెయిల్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ35 5జీ ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. యూనిసోక్ టీ760 ప్రాసెసర్, 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాలతో వచ్చింది. కార్నింగ్ గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. మోటో జీ55 ఫోన్ తోపాటు మోటో జీ35 5జీ ఫోన్ కూడా సెలెక్టెడ్ యూరప్ మార్కెట్లలో గత ఆగస్టు నెలలో ఆవిష్కరించింది.

# రోజూ 10 లక్షల స్పామర్స్


### -గుర్తించిన ఎయిర్‌టెల్ ఏఐ నెట్‌వర్క్



తమ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్పామ్ ఫిల్టర్.. రోజూ 10 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్టు సోమవారం భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఇక గత రెండున్నర నెలల్లో 800 కోట్ల స్పామ్ కాల్స్‌ను, 80 కోట్ల ఎస్ఎంఎస్‌లను కూడా గుర్తించినట్టు ఈ దేశీయ ప్రైవేట్ రంగ టెలికం సంస్థ ఓ ప్రకటనలో పేర్కొన్నది. దీంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌పై వచ్చిన కాల్స్‌లో 6 శాతం, ఎస్ఎంఎస్‌ల్లో 2 శాతం స్పామర్లు చేసినవేనని తేలింది. స్పామ్ కాల్స్ చేసింది, అందుకున్నది రెండింటిలోనూ ఢిల్లీ అగ్రస్థానంలో ఉన్నట్టు సంస్థ వెల్లడించింది. ఢిల్లీ తర్వాత ఏపీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ యూజర్లు స్పామ్ కాల్స్‌ను అధికంగా అందుకున్నారు. ఢిల్లీ తర్వాత ముంబై, కర్నాటకల నుంచి స్పామ్ కాల్స్ ఎక్కువగా వెళ్లాయి. అలాగే ల్యాండ్‌లైన్ ఫోన్ల నుంచే స్పామ్ కాల్స్ అధికంగా వస్తున్నట్టు కనిపెట్టారు. ఎస్ఎంఎస్‌ల విషయానికొస్తే.. గుజరాత్, కోల్‌కతా, యూపీల నుంచి ఎక్కువగా వచ్చాయి. ముంబై, చెన్నై, గుజరాత్ వాసులే లక్ష్యంగా ఇవి వెళ్లాయి. పురుష వినియోగదారులే లక్ష్యంగా 76 శాతం స్పామ్ కాల్స్ వచ్చాయి. ఈ ఏఐ పవర్డ్ సొల్యూషన్‌ను రెండున్నర నెలల క్రితమే ఎయిర్‌టెల్ అందుబాటులోకి తెచ్చింది. కాగా, దీంతో భారతీయ తొలి స్పామ్ ఫైటింగ్ నెట్‌వర్క్‌గా భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. మొబైల్ వినియోగదారులను విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, సందేశాలకు అడ్డుకట్ట వేయాలని టెలికం సంస్థలను టెలికం రంగ రెగ్యులేటర్ ట్రాయ్ ఆదేశించినది తెలిసిందే.


# రూపాయి.. బెంబేలు

### -చారిత్రక కనిష్ఠ స్థాయి 84.86కి విలువ



దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతోపాటు దేశీయ ఈక్విటీలు కుదేలవడంతో కరెన్సీ విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో సోమవారం ఒకేరోజు 20 పైసలు నష్టపోయి నెల కనిష్ఠ స్థాయిని 84.86ని తాకింది. మునుపెన్నడు లేని స్థాయికి పతనమైనట్లు అయింది. డాలర్‌కు అనూహ్యంగా దిగుమతిదారుల, విదేశీ బ్యాంకుల నుంచి డిమాండ్ నెలకొనడంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.70 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 84.86 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి కరెన్సీ విలువై 20 పైసలు కోల్పోయి 84.86 వద్ద ముగిసింది. గత శుక్రవారం 5 పైసలు పెరిగి 84.66 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. ఈ నెల 4న చారిత్రక కనిష్ఠ స్థాయి 84.75ని తాకిన విషయం తెలిసిందే. రూపాయి పతనంతో భారత్ దిగుమతులపై అధికంగా చెల్లింపులు జరుపాల్సి ఉంటుంది.

# ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డుపై కన్నేసిన నితీశ్ రెడ్డి!



అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. ఓటమిపాలైనప్పటికీ భారత శిబిరంలో నితీశ్ కుమార్ రెడ్డి ప్రదర్శన ఓదార్పు ఇచ్చింది. ఈ యువ ఆల్‌రౌండర్ రెండు ఇన్నింగ్స్‌ల్లో టీమిండియా ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఛేదనలో నితీశ్ కుమార్ రెడ్డి 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఆరు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఈ తెలుగు తేజం 54 బంతుల్లో 42 పరుగులు చేశాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు సాధించాడు. ఈ క్రమంలో నితీశ్ రెడ్డి అరుదైన రికార్డు కూడా నెలకొల్పాడు. ఏడో స్థానంలో లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ ఆర్డర్‌లో వచ్చి ఓ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టాప్ స్కోరర్‌గా నిలిచిన భారత నాలుగో బ్యాటర్‌గా చందు బోర్డే, ఎంఎస్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ సరసన నితీశ్ రెడ్డి నిలిచాడు. అయితే నితీశ్ రెడ్డి మరో అరుదైన రికార్డుపై కన్నేశాడు. మరో ఆరు సిక్సర్లు సాధిస్తే ఆస్ట్రేలియాలో టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన పర్యాటక జట్టు బ్యాటర్‌గా నితీశ్ చరిత్ర సృష్టిస్తాడు. కంగారూల గడ్డపై సుదీర్ఘ ఫార్మాట్‌లో క్రిస్ గేల్, వివ్ రిచర్డ్స్ 12 సిక్సర్లు సాధించి సంయుక్తంగా రికార్డు కొనసాగిస్తున్నారు. కాగా, తొలి రెండు టెస్టుల్లోనే నితీశ్ ఏడు సిక్సర్లు బాదాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బొలాండ్ బౌలింగ్‌లో రెండేసి సిక్సర్లు, మిచెల్ మార్ష్, మిచెల్ స్టార్క్, లబుషేన్ బౌలింగ్‌లో ఒక్కో సిక్సర్ బాదాడు. ఈ క్రమంలో ఇప్పటికే ఆస్ట్రేలియాలో ఫాస్ట్ బౌలింగ్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన భారత బ్యాటర్‌గా నితీశ్ రెడ్డి మరో అరుదైన ఘనత అందుకున్నాడు. పేస్ బౌలింగ్‌లో ఆరు సిక్సర్లు బాదాడు. అంతకుముందు ఈ రికార్డు జహీర్ ఖాన్, రిషభ్ పంత్, అజింక్య రహానే, రోహిత్ శర్మల పేరిట సంయుక్తంగా ఉండేది. ఈ ఆటగాళ్లంతా ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు చొప్పున బాదారు. ఇక ఓవరాల్‌గా స్పిన్-పేస్‌లో ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో రిషభ్ పంత్-రోహిత్ శర్మ (10), వీరేంద్ర సెహ్వాగ్ (8) టాప్-3లో ఉన్నారు. మూడో టెస్టులో కనీసం సెహ్వాగ్ రికార్డును నితీశ్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు జరగనుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది

# బాక్సింగ్ డే టెస్టుకు లక్ష టికెట్లు హాట్ కేకుల్లా..!



భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించి 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి బోణీ కొట్టింది. అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో ఆస్ట్రేలియా అద్భుతంగా పుంజుకుని 10 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో భారత జట్టు ఆధిక్యాన్ని 1-1తో సమం చేసింది. ఆటతో పాటు ఆటగాళ్ల మధ్య గొడవలు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని మరింత రసవత్తరంగా మార్చింది. తొలి టెస్టులో హర్షిత్ రాణా - మిచెల్ స్టార్క్‌బీ యశస్వీ జైస్వాల్ - మిచెల్ స్టార్క్ మధ్య కవ్వింపులు సాగాయి. ఇక రెండో టెస్టులో ట్రావిస్ హెడ్ - మహ్మద్ సిరాజ్ మధ్య హైవోల్టేజ్‌తో జరిగిన వాగ్వాదం ఐసీసీ చర్యలు తీసుకునేంత స్థాయి వరకు వెళ్లింది. సాధారణంగా బలమైన జట్లు భారత్ ఆస్ట్రేలియా మ్యాచ్ అంటే హోరాహోరీగా సాగుతోంది. దీనికి తోడుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే ఇరు జట్లకు కీలకంగా మారడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల తర్వాత ప్రారంభం కానున్న బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. మూడో టెస్టు మొదలుకాకముందే నాలుగో టెస్టుకు భారీ డిమాండ్ నెలకొంది. తొలి రోజుకు సంబంధించి అందుబాటులో ఉన్న పబ్లిక్ టికెట్లన్నీ అమ్ముడయ్యాయని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. మెల్‌బోర్న్ స్టేడియం కెపాసిటీ దాదాపు లక్ష మందికి ఉంటుంది. కాగా, అడిలైడ్ పింక్ బాల్ టెస్టుకు మూడు రోజుల్లో 1,35,012 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ క్రమంలో 2014-15లో అయిదు రోజులు పాటు సాగిన అడిలైడ్ టెస్టుకు హాజరైన గరిష్ట ప్రేక్షకుల సంఖ్య 113,009 రికార్డు బ్రేక్ అయ్యింది.

ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్ నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ - భారత్ విజయం డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ - ఆస్ట్రేలియా విజయం

డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50) డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు) జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).


# స్పోర్ట్స్

## పాకిస్థాన్‌పైనే భారత్ ఆశలన్నీ!




వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు రసవత్తరంగా మారింది. దక్షిణాఫ్రికా అనూహ్యంగా పుంజుకోవడంతో భారత్ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురికావడంతో పాటు సౌతాఫ్రికా సంచలన ప్రదర్శన టీమిండియా అవకాశాలను దెబ్బతీసింది. మరోవైపు ఆస్ట్రేలియాకు ఫైనల్ దారి అంత ఈజీగా లేదు. శ్రీలంక కూడా పోటీలో ఉండటంతో సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఈ డబ్ల్యూటీసీలో సౌతాఫ్రికా ఓ దశలో పోటీలోనే లేదు. తొలి అయిదు మ్యాచ్‌ల్లో ఒక్క విజయమే సాధించి రేసులో ఎంతో వెనుకబడింది. కానీ ప్రస్తుతం 63.33 విజయశాతంతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఫైనల్ బెర్తును ఖరారు చేసుకోవడానికి దక్షిణాఫ్రికాకు కావాల్సింది మరో విజయం మాత్రమే. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో సౌతాఫ్రికా రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. అయితే దక్షిణాఫ్రికా రేసు నుంచి నిష్క్రమించే ప్రమాదం కూడా ఉంది. పాకిస్థాన్‌తో జరగనున్న సిరీస్‌ను 1-1తో ముగిస్తే దక్షిణాఫ్రికా 61.11 %తో ముగిస్తుంది. ఈ సందర్భంలో సౌతాఫ్రికాను ఆస్ట్రేలియా లేదా భారత్‌లలో ఒక జట్టు అధిగమించగలదు. అయితే పాక్‌తో రెండు టెస్టులను డ్రా చేసుకుంటే..58.33 తో ముగిస్తుంది. ఈ సందర్భంలో టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితి కూడా ఉంటుంది. ఆస్ట్రేలియాను భారత్ 3-2తో ఓడించి, శ్రీలంకను ఆస్ట్రేలియా 2-0తో ఓడిస్తే... సౌతాఫ్రికాను దాటి ఆసీస్, టీమిండియా ఫైనల్స్‌కు చేరుతాయి. పాకిస్థాన్‌తో జరిగే సిరీస్‌ను 1-0తో కోల్పోతే దక్షిణాఫ్రికా దాదాపు నిష్క్రమించినట్లే. అయితే ఆస్ట్రేలియా తమ మిగిలిన అయిదు టెస్టుల్లో (భారత్‌తో మూడు, శ్రీలంకతో రెండు) రెండు కంటే ఎక్కువ విజయం సాధించకుండా, భారత్ మిగిలిన మూడు టెస్టుల్లో ఒక్క విజయం- ఒక్క డ్రా కంటే ఎక్కువ సాధించకుండా ఉంటే సౌతాఫ్రికాకు ఫైనల్ చేరే అవకాశాలు ఉంటాయి. కాగా, ఈ నేపథ్యంలో భారత్‌కు ఫైనల్ అవకాశాలు మరింత మెరుగవ్వాలంటే.. ఆస్ట్రేలియాపై సిరీస్ నెగ్గడంతో పాటు పాకిస్థాన్ విజయం సాధిస్తే పని తేలిక అవుతుంది.

# సాలిడ్ కమ్ బ్యాక్ కోసం సమంత ప్లానింగ్.!



## అందుకే ఆ డైరెక్టర్ తో

ఒకప్పుడు స్టార్ లీగ్‌లో కనిపించిన.. ఈ మధ్య స్లో అయ్యారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా బ్రేక్ తీసుకున్న ఈ బ్యూటీ తరువాత బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నారు.ఎక్కువగా డిజిటల్ ప్రాజెక్టస్ మీదే దృష్టి పెట్టిన సమంత, అందులోనూ యాక్షన్ రోల్స్‌కే ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ అయిన షోస్‌తో పాటు సెట్స్ మీద ఉన్న ప్రాజెక్ట్స్‌లోనూ అలాంటి క్యారెక్టర్సే ప్లే చేస్తున్నారు. సమంత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసిన ప్రాజెక్ట్ ది ఫ్యామిలీ మ్యాన్ 2. అప్పటి వరకు సౌత్ సినిమాల్లో జస్ట్ గ్లామర్ హీరోయిన్‌గా మాత్రమే ఉన్న సామ్, ఈ షోలో బోల్డ్ సీన్స్‌తో పాటు యాక్షన్ సీన్స్‌లోనూ నటించారు. నార్త్ ఎంట్రీలో యాక్షన్ ఇమేజ్ సమంతకు బాగానే హెల్ప్ అయ్యింది. అందుకే అదే టీమ్‌తో వరుస ప్రాజెక్ట్స్ చేస్తున్నారు సామ్. ఆల్రెడీ ది ఫ్యామిలీ మ్యాన్ 3లోనూ సమంత కనిపించబోతున్నారన్న హింట్ ఇచ్చారు మేకర్స్. ది ఫ్యామిలీ మ్యాన్ 2 తెరకెక్కించిన రాజ్ అండ్ డీకేనే, రీసెంట్‌గా రిలీజ్ అయిన సిటాడెల్ హనీ బన్నీకి కూడా దర్శకులు. హాలీవుడ్‌లో సూపర్ హిట్ అయిన సిటాడెల్‌ను ఇండియన్ నేటివిటీకీ తగ్గట్టుగా మార్చి తెరకెక్కించారు రాజ్ అండ్ డీకే.




# ముఫాసాతో చాలా అనుబంధం ఉందంటున్న మహేశ్ బాబు

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ ది లయన్ కింగ్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడీ ఈ క్రేజీ ప్రాజెక్టుకు ప్రీక్వెల్ వస్తోంది ముఫాసా: ది లయన్ కింగ్ . ఈ క్రేజీ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీ తెలుగు వెర్షన్‌ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు వాయిస్ అందించాడు.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తన ఎక్షయిట్‌మెంట్‌ను షేర్ చేసుకున్నాడు మహేశ్ బాబు. అత్యంత ఐకానిక్ పాత్రల్లో ఒకటి ముఫాసా. నా కల నిజమైందని భావిస్తున్నా. నేను ఎప్పటి నుంచో చూస్తున్న పాత్రల్లో ముఫాసా ఒకరు. ముఫాసా తన కుటుంబాన్ని చూసుకునే విధానం నాకు చాలా ఇష్టం. నేను అతనితో దగ్గరి అనుబంధాన్ని కలిగి ఉన్నానని చెప్పుకొచ్చాడు మహేశ్ బాబు. హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ అందించాడు. ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఫొటో రియలిస్టిక్ టెక్నాలజీతో వస్తున్న ఈ సినిమాకు అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకుడు ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన తంగలాన్..

చియాన్ విక్రమ్- స్టార్ డైరెక్టర్ పా. రంజిత్ కాంబినేషన్?లో తెరకెక్కిన తంగలాన్ సినిమా ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చింది. ఈ ఏడాది ఆగస్టు 15న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ దక్కించుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందా అని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు సడెన్ సర్‌ప్రైజ్ ఇంచ్చింది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే సైలెంట్‌గా ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడలో ఈ చిత్రం అందుబాటులో ఉన్నది.850?ల్లో బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. గోల్డ్ హంట్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో హీరోయిన్లు మాళవిక మోహనన్, పార్వతి తిరువొత్తులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ సంగీతం అందిచగా, స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈ సినిమా రూపొందింది. అయితే తంగలాన్‌ను ఓటీటీలో విడుదల చేయొద్దంటూ తిరువళ్లూరుకు చెందిన పోర్కోడి మద్రాస్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ సినిమాలో వైష్ణవులను అవమానించేలా సీన్స్ ఉన్నాయని, బౌద్ధమతం గురించి చాలా పవిత్రంగా చూపించారని అందులో పేర్కొన్నారు. ఇప్పుడు ఓటీటీలో విడుదలైతే ఇరు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. కేసు విచారణ అనంతరం ఈ సినిమా తాజాగా ఓటీటీలో విడుదలైంది.

# రష్మికతో పోటీ పడుతున్న కీర్తి.. సక్సెస్ అవుతారా ??



పాత్ బ్రేకింగ్‌లో ఎంత మజా ఉంటుందో.. ఆల్రెడీ ఉన్న పాత్‌లో జాగ్రత్తగా అడుగులు వేసి డెస్టినేషన్ రీచ్ కావడంలోనూ అంతే హ్యాపీనెస్ ఉంటుంది. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న విషయాలు.. రష్మిక అండ్ కీర్తీ సురేష్‌కి యాప్ట్ గా ఉంటాయి. ఇప్పుడున్న సిట్చువేషన్‌ని బట్టి రష్మిక సక్సెస్ అయ్యారు. మరి కీర్తి సురేష్ సంగతేంటి? ఎదగడం అంటే అడుగులో అడుగు వేయడం... మెట్టుకు మెట్టూ ఎక్కడం అని స్ట్రాంగ్‌గా నమ్మారు రష్మిక మందన్న. అందుకే ఎదగడానికి ఉన్న ఏ అవకాశాన్నీ ఆమె మిస్ చేసుకోలేదు. ఓ వైపు గ్లామర్, మరోవైపు పెర్ఫార్మెన్స్.. ఇటు కమర్షియల్ ఫార్ములా... అన్నిటినీ జాగ్రత్తగా కవర్ చేస్తున్నారు. మన దగ్గరే కాదు, నార్త్ సినిమాలకు కూడా బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నారు రష్మిక మందన్న. రెగ్యులర్ సినిమాల్లోనే కాదు, పీరియాడిక్ టచ్ ఉన్న మూవీస్‌కి కూడా ఆమెను తీసుకోవచ్చనే కాన్ఫిడెన్స్ క్రియేట్ అవుతోంది మేకర్స్ లో. పాటలకు కావాల్సిన గ్లామర్, సిట్చువేషన్‌కి కావాల్సిన సీరియస్‌నెస్‌నీ పండించగలరనే కాన్ఫిడెన్స్ పుష్ప2 చూశాక స్ట్రాంగ్‌గా రిజిస్టర్ అయింది ఇండస్ట్రీకి. రష్మిక రూట్లో ట్రావెల్ చేస్తున్న సౌత్ హీరోయిన్లు ఎవరు అని ఆరా తీస్తే, అందరికీ కీర్తి సురేష్ పేరు కనిపిస్తోంది. కెరీర్ స్టార్టింగ్‌లో ఫుల్ పెర్ఫార్మెన్స్ రోల్స్ కి పరిమితమయ్యారు ఈ లేడీ. తర్వాత కాస్త రూటు మార్చి కమర్షియల్ టచ్ ఉన్న సినిమాల్లో స్టార్ హీరోల పక్కన మెప్పించారు. ఇప్పుడు నార్త్ ఎంట్రీ మూవీ బేబీ జాన్ కోసం ఫుల్‌గా మేకోవర్ అయ్యారు కీర్తి. ప్యాన్ ఇండియా ప్రాజెక్టుల్లో సక్సెస్ కావాలంటే గ్లామర్‌కి ఉన్న ఇంపార్టెన్స్ గురించి బాగానే తెలుసుకున్నారు ఈ బ్యూటీ. రీసెంట్‌గా రిలీజ్ అయిన నయన మటక్క సాంగ్‌లో కీర్తిని చూసిన వారు.. రష్మిక రూట్లో పక్కాగా ట్రావెల్ చేస్తున్నారుగా..! అని అంటున్నారంటేనే... కీర్తి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**